వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



విజయవాడ	సంపుటి : 25	సంచిక : 37	ది. 8-5-2026	శుక్రవారం	పేజీలు : 8	వెల : రూ.1/-
VIJAYAWADA	Vol.No : 25	Issue No : 37	Date : 8-5-2026	Friday	Pages : 8	Rs.1/-

నేను కాదు... మనం

● క్షేత్ర స్థాయి ఉద్యోగుల అనుభవాన్ని వినియోగించుకోవాలి ● సింగపూర్ ఉత్తమ విధానాలను ఓ జిల్లాలో అమలు చేద్దాం● టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాకు అత్యధిక ఆదాయం ● 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి,మే 7 (వార్తాప్రభ) : టీమ్ వర్క్‌తోనే అభివృద్ధి జరుగుతుందని... నేను అని కాకుండా.. మనం అనే ఆలోచన విధానం అందరిలో రావాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక నుంచి తాను కూడా నేను అనే పదాన్ని పక్కన పెట్టి మనం అనే పదాన్ని ఉపయోగిస్తానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో వివిధ అంశాలపై చర్చ జరిగింది. దీంట్లో భాగంగా జీఎస్డీపీ గ్రోత్, జిల్లాల వారీగా జీఎస్డీపీ అంచనాలు, సింగపూర్ దేశంలో మంత్రులకు ట్రైనింగ్ వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ, అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. సింగపూర్ దేశంలో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయి. సింగపూర్ అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్ గా అభివృద్ధి చేద్దాం. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేపట్టాలి. సింగపూర్ దేశంలో నేను కాదు.. మనం అనే విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో కూడా నేను కాదు మనం అనే విధానాన్నే అవలంభిద్దాం. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చినా... సంక్షేమ, అభివృద్ధి జరగుతున్నా.. అందరి కృషి వల్లే సాధ్యమైంది. కలిసి కట్టుగా పని చేస్తే... ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకుంటే ప్రభుత్వం మరింత విజయవంతంగా సేవలు అందించగలదు. నేను కాదు మనం అనే విధానాన్ని నాతో ప్రారంభిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో ఆలోచన చేయాలి. జీఎస్డీపీ విషయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ప్రజలపై ప్రభావం చూపిస్తాయి. గిరిజన ప్రాంతంలో ఉంటూనే పార్వతీపురం, అల్లూరి జిల్లాల్లో అభివృద్ధి వేర్వేరుగా ఉంది. అల్లూరి జిల్లాలో కాఫీ పంటకు విలువ జోడింపుతో జీఎస్డీపీ ఎక్కువగా ఉంది. అభివృద్ధిపై దృష్టి సారించాలి... ప్రగతి సాధనలో కీలకంగా వ్యవహరించాలి. సర్వీస్ సెక్టార్ మరింతగా పెరగాలి. దేశ జీడీపీలో ఏపీ 10 శాతం మేర వ్యవసాయ ఉత్పత్తుల వాటాను కలిగి ఉంది. కొన్ని జిల్లాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయి.. వాటికి సంబంధించిన ప్లాంట్లు వస్తే మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంది. జీఎస్డీపీ గ్రోత్ విషయంలో కలెక్టర్లు ఎలా పని చేస్తున్నారనే అంశంపై అధ్యయనం చేస్తున్నాం. నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి ఎలా సాధించాలన్నదానిపై జిల్లా కలెక్టర్లు ఆలోచనలు చేయండి. అన్నమయ్య జిల్లా కలెక్టరే దీనికి ఉదాహరణ. బెస్ట్ పాలసీల అమల్లో కలెక్టర్లు పోటీలు పడాలి. రాష్ట్ర స్థాయిలో కలెక్టర్లకు పోటీ పెట్టినట్లే... జిల్లా స్థాయిలో నియోజకవర్గాల మధ్య పోటీ పెట్టండి. ఫీల్డ్ లెవల్ ఆఫీసర్లకు చాలా అనుభవం ఉంటుంది.. వాళ్ల దగ్గర చాలా సమాచారం ఉంటుంది. క్షేత్ర స్థాయి అధికారులను సమర్థంగా వినియోగించుకుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది.. సంక్షేమం చక్కగా అందుతుంది... వినూత్నమైన ఆలోచనలను అమలు చేసేందుకు అవకాశం దక్కుతుంది. సూర్యలంక, మంగినపూడి, విశాఖ, శ్రీకాకుళం, మైపాడు తదితర ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్లు అభివృద్ధి చేస్తే స్థానికులకు అవకాశాలు పెరుగుతాయి.

బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

● రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ... వారానికో శంకుస్థాపన ● వేగంగా పనిచేయాలి... అంతే వేగంగా అభివృద్ధి చూపించాలి ● స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగన్‌కే పరిమితం కాకూడదు ● పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యం ● వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరతను అధిగమించవచ్చు ● జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి ● కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా... ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం ● 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

అమరావతి,మే 7 (వార్తాప్రభ) : అభివృద్ధి సహా వివిధ రంగాల్లో బెంచ్ మార్క్ సెట్ చేసేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడుకునేవారో... ఇప్పుడేం మాట్లాడుకుంటున్నారో ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామస్థాయి ఉద్యోగులను కూడా మోటివేట్ చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్లే తీసుకోవాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో రెండు రోజులపాటు జరిగే 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం డైవర్ట్ చేసింది. రూ.1.30 లక్షల కోట్ల బిల్లులు కూడా గత పాలకులు మనపై రుద్దారు. గత పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్రం గుంతలు పడిన రోడ్లతో విధ్వంసమైంది. అందరి సహకారంతో అలాంటి పరిస్థితి నుంచి గట్టెక్కి... వ్యవస్థలను గాడిలో పెట్టగలిగాం. ప్రజా ప్రతినిధులు-అధికారుల కలయికే ప్రభుత్వం. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత. ఇప్పుడు సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తున్నాం. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

W-D-WC.. ఇదో సైకిల్.."అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ వస్తోంది. మంత్రుల నుంచి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధి, ఉద్యోగి వరకూ అంతా బాధ్యతగా ఉండాలి. వచ్చిన ఫిర్యాదులు పదిశాతం పరిష్కారం కావాల్సిందే. ఆర్థికేతర ఫిర్యాదులను పరిష్కరించకుండా.. కొందరు పైకి కిందకు ఫైళ్లు తిప్పుతున్నారు... వాటిని తక్షణం పరిష్కరించాలి. ఆర్థికపరమైన ఫిర్యాదుల గురించి కూడా విచారణ చేసి సరైన వాటిని పరిష్కరించాలి. 2027 మార్చి నాటికల్లా రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన కావాలి. సమస్య పరిష్కారం కోసం వినూత్నంగా ఆలోచనలు చేస్తే సుపరిపాలన అందించినట్లే. డబ్బులు లేవనడం కాదు... సంపద సృష్టికి పని చేయాలి... చేద్దాం. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, వెల్త్ క్రియేషన్ అనేది ఓ సైకిల్. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో భద్రత, భరోసా కల్పించాం. పీ4తో ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం. 26 కొత్త పాలసీలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ అంటే నమ్మకాన్ని కల్పించాం. రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాన్ని డ్రైవ్ చేయడమనేది గర్వంగా ఉండేది. కాలేజీ రోజుల్లో ఎన్ ఫీల్డ్ డ్రైవ్ చేయడాన్ని గొప్పగా ఫీలయ్యేవాళ్లం. అలాంటి రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థను ఏపీకి తెచ్చాం. రూ. 23 లక్షల కోట్ల ఎంఓయూలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల మేర ఉద్యోగాలు వస్తాయి. గ్రీన్ ఎనర్జీతో పాటు గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తి దిశగా ముందుకు వెళుతున్నాం. డేటా, ఏఐ, క్వాంటం లాంటి టెక్నాలజీలకు ఏపీ కేంద్రంగా మారనుంది. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకోగలుగుతున్నాం. వేసవిలో దేశ ప్రజలను చల్లబరిచే ఏసీలు మన రాష్ట్రం నుంచే సరఫరా చేసే పరిస్థితికి వచ్చాం.

పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

● భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన ● అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా అభివృద్ధి ప్రణాళికలు ● 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

ముంబై, మే 7 (వార్తాప్రభ) : అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోర్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు.

వ్యవసాయ, ఆక్వా వ్యర్థాలతో అద్భుత సంపద సృష్టి..

● పశ్చిమ గోదావరి జిల్లా 'సర్కులర్ ఎకానమీ బ్లూప్రింట్' ను ప్రశంసించిన సి.ఎం.

అమరావతి,మే 7 (వార్తాప్రభ) : 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేసిన ప్రజెంటేషన్ "సర్కులర్ ఎకానమీ బ్లూప్రింట్" అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది.వ్యవసాయం మరియు ఆక్వా రంగాల ద్వారా వచ్చే వ్యర్థాలను పర్యావరణానికి ముప్పుగా కాకుండా, అత్యంత విలువైన బయో-ఉత్పత్తులుగా, సంపదగా ఎలా మార్చవచ్చో ఆమె తన ప్రజంటేషన్‌లో కళ్లకు కట్టినట్లు వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయం పరంగా ఎంతో సంపన్నమైనదని, 2026 నాటికి తలసరి ఆదాయం రూ. 3.5 లక్షలు దాటబోతోందని, కానీ పారిశ్రామిక రంగం మాత్రం కేవలం 16 శాతం వాటాతో వెనుకబడి ఉందన్న వాస్తవాన్ని ఆమె సభ ముందు ఉంచారు. కేవలం వ్యవసాయంపైనే ఆధారపడకుండా, జిల్లాను పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడానికి ఈ వ్యర్థాల నుంచి సంపద సృష్టించే (వేస్ట్ టు వెల్త్) మోడల్ ఒక గొప్ప పరిష్కారమని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి, ఆక్వా, పశు సంపద, మరియు కోకో.. ఈ నాలుగు రంగాల్లో వ్యర్థాలను ఎలా వాడుకుంటున్నారో కలెక్టర్ నాగరాణి సవివరంగా వెల్లడించారు.వరిని కేవలం ఆహార పంటగానే కాకుండా పారిశ్రామిక ముడిసరుకుగా భావిస్తున్నామని, వరి పొట్టు నుంచి విద్యుత్ మరియు సిలికా జెల్, తవుడు నుంచి రైస్ బ్రాన్ ఆయిల్, అలాగే నూకలు మరియు గడ్డి నుంచి ఇథనాల్ తయారు చేసేలా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

మే 10 న హైదరాబాద్ కు ప్రధాని మోడీ

మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

హైదరాబాద్,మే 7 (వార్తాప్రభ) : ఈనెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లు, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలపై నాయకులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ జాతీయ బీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ , బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మండలి పక్ష నేత ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య, అంజి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA NO : 738/25
IN
OS NO : 219/2025
బిట్వీన్:
అమరనేని శ్రీనివాసరావు
-----పిటిషనర్/వాది
మరియు
1.దొడ్డ వెంకట నాగేశ్వరరావు (మరియు 3. ఇతరుల.
----రెస్పాండెంట్స్/ప్రతివాదులు
1వ రెస్పాండెంట్/ప్రతివాది :
దొడ్డ వెంకట నాగేశ్వరరావు, తండ్రి: అప్పారావు, నివాసం: డోర్ నంబర్ : 16- 170/1, శివలయం ఎదురు, నందిగామ టౌన్, నందిగామ మండలం, NTR జిల్లా, AP
పై నెంబర్ దావా పిటిషనర్ / వాది, రెస్పాండెంట్స్/ప్రతివాదులు మీద డిక్లరేషన్ దావా వేసినారు, సదరు దావాలో 1వ రెస్పాండెంట్/ ప్రతివాదివైన మీకు దావా నోటీసులు నిమిత్తం ఎన్నిమార్లు బెటాలు కట్టిననూ సదరు దావా నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచునందున, ప్రత్యామ్నాయ అమలు నిమిత్తము, పిటిషనర్/వాది ఈ పత్రిక ప్రకటన ద్వారా శ్రీ కోర్ట్ వారి నుంచి ఆర్డర్ తీసుకోనియున్నారు. ది.13-05-2026వ తేదిన ఉదయం 10.00 గం,.లకు పైన తెలుపబడిన కోర్టులో మీరు కాని, మీ తరుపున న్యాయవాది హాజరై, మీ ఆక్షేపణలు తెలియ జేయగలరని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించేదరని ఇందుములముగా తెలియ చేయట మైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది.13-05-2026
కోర్టు : శ్రీయుత నందిగామ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నందిగామ
సమయం: ఉదయం. 10.00 గం. లకు
ఇట్లు :
బెజవాడ గోపి
అడ్వకేట్, నందిగామ.
ఫోన్: 9063838333
స్థలము : నందిగామ
తేది.06-05-2026

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No.219/2025
బిట్వీన్:
అమరనేని శ్రీనివాసరావు
-----వాది
మరియు
1.దొడ్డ వెంకట నాగేశ్వరరావు (మరియు 3.ఇతరులు)
----- ప్రతివాదులు
1వ ప్రతివాది అయిన దొడ్డ వెంకట నాగేశ్వరరావు, తండ్రి: అప్పారావు, నివాసం: డోర్ నంబర్ : 16-170/1, శివలయం ఎదురు, నందిగామ టౌన్, నందిగామ మండలం, NTR జిల్లా, AP.
పై నెంబర్ దావాలో వాది, ప్రతివాదులు మీద డిక్లరేషన్ దావా వేసినారు. సదరు దావాలో 1వ ప్రతివాదివైన మీకు దావా సమన్లు నిమిత్తం ఎన్నిమార్లు బెటాలు కట్టిననూ సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచునందున, ప్రత్యామ్నాయ అమలు నిమిత్తము, పిటిషనర్/వాది ఈ పత్రిక ప్రకటన ద్వారా శ్రీ కోర్ట్ వారి నుంచి ఆర్డర్ తీసుకోనియున్నారు. ది.13-05-2026వ తేదిన ఉదయం 10.00 గం,.లకు పైన తెలుపబడిన కోర్టులో మీరు కాని, మీ తరుపున న్యాయవాది హాజరై, మీ ఆక్షేపణలు తెలియ జేయగలరని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించేదరని ఇందుములముగా తెలియ చేయట మైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది.13-05-2026
కోర్టు : శ్రీయుత నందిగామ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నందిగామ
సమయం: ఉదయం. 10.00 గం. లకు
ఇట్లు :
బెజవాడ గోపి
అడ్వకేట్, నందిగామ.
ఫోన్: 9063838333
స్థలము : నందిగామ
తేది.06-05-2026

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E. P. No. 88 / 2025
in
O. S. No. 299 /2022
Between:
భుక్య భారతి ----D. Hr
మరియు
పేర్ని నాగ వెంకటలక్ష్మీ వగైరా
------J. Drs
ORDER 21 RULE 66
NOTICE TO :-J. Dr -2 :
పేర్ని పవన్ సాయి దశరధ్
S/o. (లేటు) రవి కుమార్
డోర్ నెం. 20/503, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబరు E. P. లో 2వ J. Dr అయిన మీకు ఆర్డర్ 21 రూల్ 66 ప్రకారం నోటీసు నిమిత్తం ది 13.05.2026 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకు పైకోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధ ములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియ చేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు :
V.V. వరదరాజులు
D. Hr **తరపున న్యాయవాది, మచిలీపట్నం.**

సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం

● చలనచిత్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం లభిస్తోంది ● త్వరలో సీఎం చంద్రబాబును కలిసి ఇండస్ట్రీ సమస్యలపై చర్చిస్తాం ● ఏపీ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ తొలి సమావేశంలో అధ్యక్షుడు మంథా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ చైతన్య జంగా ● ప్రముఖ కథానాయిక పాయల్ ముఖర్జీకి 'దశాబ్ది నటి' పురస్కారం

విజయవాడ,మే 7 (వార్తాప్రభ) : ఏపీ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతనంగా ఎన్నికైన ఈసీ సభ్యుల తొలి సమావేశం గురువారం విజయవాడలోని హోటల్ ప్రైడ్ మాధవ్‌లో ఘనంగా నిర్వహించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, నిర్మాణ రంగానికి ప్రోత్సాహం, థియేటర్ల సమస్యలు, కొత్త అవకాశాల సృష్టి, ప్రభుత్వ సహకారం వంటి పలు కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సినీ రంగానికి చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు, నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు, సినీ ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఛాంబర్ అధ్యక్షుడు మంథా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సినీ పరిశ్రమకు అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తున్నారని, చిత్ర నిర్మాణం, స్టూడియోలు, థియేటర్ల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి చర్చించనున్నట్లు వెల్లడించారు. సినీ పరిశ్రమకు ప్రత్యేక విధానాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని, పరిశ్రమలో యువతకు మరింత అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జనరల్ సెక్రటరీ

చైతన్య జంగా మాట్లాడుతూ చిన్న సినిమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త దర్శకులు, నటులు, సాంకేతిక నిపుణులకు ప్రోత్సాహం కల్పించేందుకు ఛాంబర్ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ వినియోగంతో సినీ రంగంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, వాటికి అనుగుణంగా పరిశ్రమను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలో ఐక్యతతో ముందుకు సాగితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

పాయల్ ముఖర్జీకి 'దశాబ్ది నటి' పురస్కారం.. ఈ సందర్భంగా సినీ రంగంలో పదేళ్లుగా సేవలందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రముఖ కథానాయిక పాయల్ ముఖర్జీకి 'దశాబ్ది నటి' పురస్కారాన్ని ఘనంగా అందజేశారు. ఛాంబర్ నేతలు ఆమెకు దుశ్శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు అవార్డును అందజేశారు. వివిధ భాషల్లో నటిస్తూ ప్రేక్షకుల ఆదరణ పొందిన పాయల్ ముఖర్జీ సినీ ప్రయాణాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. అవార్డు అందుకున్న అనంతరం పాయల్ ముఖర్జీ మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకుల ప్రేమాభిమానాలు తనకు ఎప్పటికీ మరచిపోలేనివని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి పాత్రలతో ప్రేక్షకులను అలరించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నవరంగ్ థియేటర్ అధినేత వాసిరెడ్డి భూపాల్ ప్రసాద్, ప్రముఖ సినీ నిర్మాత పూసల కిశోర్, ఏపీ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ మల్లా రెడ్డి, ఉపాధ్యక్షులు మధుకర్ గొట్టుపర్తి, లక్కరాజు రాధారాజేశ్వరి, జాయింట్ సెక్రటరీలు పగడాల సోలేమాన్, పమిడిమర్రి శిరీష, ట్రెజరర్ మిథనా ఈశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మట్టా లావణ్య, వంటాకుల కవితతో పాటు సినీ రంగ ప్రముఖులు, ఛాంబర్ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఛాంబర్ ప్రతినిధులు పరిశ్రమ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

మేఘనను అభినందించిన కలెక్టరు మహేష్

అమలాపురం,మే 7 (వార్తాప్రభ) : ఇటీవల విడుదల అయిన 10వ తరగతి ఫలితాలలో 598/600 సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ, జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచిన పడవల శశి మేఘనను జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ అభినందించారు.కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది లేదన్నారు.మేఘన భవిష్యత్ కార్యాచరణ అడిగి కలెక్టరు లేలుసుకున్నారు. సివిల్స్ లో ర్యాంకు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలన్నదే తమ ధ్యేయమని మేఘన కలెక్టరుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేఘన తల్లిదండ్రులు విశ్వ ప్రసాద్, రాజేశ్వరి తోపాటు ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న కోణాలు కలిగిన వ్యక్తి లాయర్ ప్రకాష్

విస్సన్నపేట,మే 7 (వార్తాప్రభ) : నాటే విస్సన్నపేట తాలూకా పరిధిలో జన్మించిన వైసీపీ లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని వజ్ర ఏలి సూర్యప్రకాశరావు అలియాస్ ప్రకాష్ లాయర్ గా సేవలందిస్తూ పేదలపాలిటి పెన్నిధి గా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన అంచలంచెలుగా ఎదిగి విద్యార్థి దశలో స్కూల్ ఎలక్షన్స్ నందు పాల్గొని తనదైన ముద్రను వేయటం జరిగింది. నోటరీగా అదనంగా సేవలందిస్తున్న ఆయన పేదలకు మాత్రం ఉచితంగా సర్వీస్ అందిస్తున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ నేడు వైసీపీ పార్టీలో మంచి వక్తగా పొల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవాన్ని రంగరించి ఎన్నికలలో తన మార్కు చూపిస్తున్నట్లు పలుచోట వినిపిస్తుంది. శుక్రవారం ఆయన జన్మ దినోత్సవ ఉత్సవ మహోత్సవ వేడుకలలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు గుప్త దానాలు నిర్వహించినట్లు విశ్వసినీయ వర్గాల సమాచారం అందుతుంది. ఇటీవల పలు సామాజిక వర్గాల వారికి ఆయన బియ్యం టిక్కీలను అందించారు . వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సురేఖ కాలంగా ఆయన విశేష సేవలు అందిస్తున్నారు.

జిల్లా అధికారిని గౌరవించిన మండల గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు

విస్సన్నపేట,మే 7 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో స్వర్ణ గ్రామశీ జిల్లా అధికారి కె వి ఎస్ రవికుమార్ గురువారం విస్సన్న పేట గ్రామసచివాలశీ 1,3 లను సందర్శించారు. అనంతరం సచివాలయ సిబ్బంది తో నిర్వహించిన సమావేశంలో నేటి సమాజంలో అందరి అరిచేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ యూజ్ చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని ఈ సమయంలో ప్రతి ఒక్కరికి వాట్స్‌అప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు పట్ల సంపూర్ణ అవగాహన కల్పించవలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్, రామ్మోహన్ ఈవో హరికృష్ణ కుమార్ లు సముచిత రీతిన ఘన సన్మానం నిర్వహించారు.

వైద్యరంగంలో ఆయనది చరిత్ర చెరగని తరగని ముద్ర

తిరువూరు,మే 7 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు జయ కృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు వెనకబడ్డ ప్రాంతం తిరువూరు మండలం ఎరుకపాడు గ్రామంలో జయమ్మ కృష్ణయ్య మధ్యతరగతి కుటుంబం దంపతులకు మూడో సంతానం ఆయన బాల్యమంతా విదభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ విద్యార్థి దశ నుండి స్కూల్లో చురుగ్గా ఉండి చదువుకునేవారు ఆయన చదువుకునే రోజుల్లో ఇంట్లో కరెంటు ఉండేది కాదు రాత్రి పగలు కష్టపడి చదివి వైజాగ్లో మెడికల్ కాలేజీలో ఉచిత సీటు సాధించాడు ఎంతో కష్టపడి వైద్య విద్యలో రాణించి డాక్టర్ పట్టా పొందారు గవర్నమెంట్ డాక్టర్ గా ఉద్యోగం సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ మారుమూల ప్రాంతంలో పేదలకు ప్రజలకు వైద్య సేవలు అందించి అక్కడ ప్రాంత ప్రజల మన్ననలు పొందారు కానీ ఆయన ఆలోచన ఎప్పుడు తాను జన్మించిన తిరువూరు ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యముతో అంది వచ్చిన అవకాశాలను వదిలివేసి తిరువూరులో మొదట చిన్నగా ప్రారంభించిన ఆయన వైద్య సేవలు ఈరోజు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల ప్రజలకు ఆయన అందించే వైద్యం ఒక సంజీవని గా మారింది ఈ ప్రాంత ప్రజలకు ఒక దేవుడిగా ఆయన ప్రజల హృదయాల్లో కొలువై ఉన్నారు ఈ ప్రాంతంలో వైద్య వృత్తిని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు ఆయన మాట మంచితనం ఆయన దగ్గరకు వచ్చే వారికి ఇచ్చే వైద్య భరోసా ఎవరి నోటా విన్నా ఎవరి మాట విన్నా ఆయన పేరే వినిపిస్తుంది కన్న తల్లిదండ్రులకు ఇచ్చే గౌరవం అమ్మానాన్న పేరు మీద హాస్పటల్ నిర్మించటం వారికి ఇచ్చిన గౌరవం కష్టపడి శ్రమించి పైకి వచ్చిన వ్యక్తి జయ కృష్ణ హాస్పిటల్ అధినేత అధ్యక్షులు అని ఒక సందర్భంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు గారు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే వ్యక్తి డాక్టర్ నాగేశ్వరావు గారిని ఎమ్మెల్యే గారు ఆయన అభినందించారు వైద్య వృత్తిలో దశాబ్ద కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు అభినందనలు

వేర్వేరు కేసుల్లో ముగ్గురు అరెస్ట్

● 50 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

కాకినాడ,మే 7 (వార్తాప్రభ) : జిల్లాలో వరుస చైన్‌స్నాచింగ్‌లు, ఇంటి దొంగతనాలు, మోటార్ సైకిల్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను కాకినాడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 50 లక్షల 16 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులు, నగదు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి గురువారం జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ వివరాలను తన కార్యాలయంలో వెల్లడించారు. కాకినాడ-2 టౌన్, సర్పవరం, పిఠాపురం, ఇంద్రపాలెం, కోరింగ పోలీస్ స్టేషన్ల పరిధితో పాటు కోనసీమ జిల్లా దాక్షారామంలో నమోదైన 12 కేసులను పోలీసులు ఛేదించగా వీటిలో ఏడు చైన్‌స్నాచింగ్‌లు, రెండు ఇంటి దొంగతనాలు, ఒక ఏటీఎం కార్డు మోసం, రెండు మోటార్‌సైకిల్ చోరీ కేసులు ఉన్నాయన్నారు. చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టైన పల్లా సురేంద్రకుమార్, రంగాల శ్రీనివాసరెడ్డి వద్ద నుంచి 320 గ్రాముల బంగారం, 600 గ్రాముల వెండి, 40 వేల నగదు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 46లక్షల 50 వేల రూపాయలని ఎస్పీ చెప్పారు. మరో నిందితుడు రచ్చ నాగ సతీష్‌కుమార్ అలియాస్ బబ్లు వద్ద నుంచి 430 గ్రాముల వెండి, మూడు మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 3 లక్షల 66 వేల వరకు ఉంటుందని చెప్పారు. నిందితులు ఒంటరిగా వెళ్తున్న మహిళలు, వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఏటీఎంల వద్ద వృద్ధులకు సహాయం చేస్తున్నట్లు నటించి కార్డులు మార్చి నగదు దోచుకునేవారని పేర్కొన్నారు. తాళాలు వేసి ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలు చేయడం, బయట పార్క్ చేసిన మోటార్‌సైకిళ్లను దొంగిలించడం వీరి నేర పద్ధతిగా వెల్లడైందన్నారు. బంగారు గొలుసు దొంగతనాల ముద్దాయిలను బుధవారం సామర్లకోట రోడ్లోను, మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ముద్దాయిని వలసపాకలలో అరెస్ట్ చేసినట్టు చెప్పారు. విహారయాత్రలకు ఇల్లు వదిలి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు తెలియజేస్తే తాము వచ్చి ఎల్ హెచ్ ఎంఎస్ అనే పరికరాన్ని అమర్చుతామని దానిని వినియోగికోవాలని ఎస్పీ సూచించారు. ఈ కేసులను ఛేదించిన ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఎస్ఐ డిఎస్పి కెవివి సత్యనారాయణ, సీసీఎస్ సీఐ వి కృష్ణ, కాకినాడ టూ టౌన్స్ ఆర్ అప్పలనాయుడు, సామర్లకోట క్రైమ్ సీఐ ఆర్ అంకబాబు, కాకినాడ-2 టౌన్ ఎస్ఐ బుజ్జిబాబు, సర్పవరం ఎస్ఐ ఎం ఏసుబాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

తిరువూరు,మే 7 (వార్తాప్రభ) : తిరువూరు పట్టణం 4వ వార్డు తోకపల్లి ప్రాంతంలో ఇటీవల మరణించిన కొప్పుల గోపి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సంవత్సరం క్రితం భర్తను కోల్పోయి, వారం రోజుల క్రితం ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని కూడా కోల్పోయి తీవ్ర మనోవేదనలో ఉన్న కొప్పుల సైదామ్మ ని పరామర్శించి, ధైర్యం చెబుతూఎమ్మెల్యేశ్రీనివాసరావు రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకొని, వారికి ప్రభుత్వం తరఫున అందే సంక్షేమ పథకాలు త్వరితగతిన అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్వర్ణ వార్డు కార్యాలయ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి, కొప్పుల సైదామ్మ వివరాలు నమోదు చేసి సంబంధిత పత్రాలు స్వీకరించి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు. ప్రజలకు కష్టసమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని శాసనసభ్యులు హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మానవతా దృక్పథాన్నిఅభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సర్నాల వెంకటేశ్వరరావు ఆకుల దుర్గ ప్రసాద్ హనుమంత్ శ్రీనివాసరావు , షేక్ హన్నీ , ముత్యాల మధు ధావన్ , డి. రామకృష్ణ సిరికొండ ప్రసాద్ ఎన్. రామకృష్ణ మురుగుల ప్రసాద్ , నవీన్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కాకర్లమూడి లో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత

పెడన,మే 7 (వార్తాప్రభ) : పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో మీ భూమి- మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసి ఈ పట్టాదారు పుస్తకాల ద్వారా రైతన్నలకు భూములకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో రెవెన్యూ శాఖలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలకు, రైతులకు అత్యంత పారదర్శకమైన వేగవంతమైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.. ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ హక్కు అన్నారు.గత ప్రభుత్వంలో భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిన కారణంగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ భూ యజమానులకు హక్కులపై సంపూర్ణ భరోసాను కల్పిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తగు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు సోలార్ యూనిట్లు అన్నదాత సుఖీభవ కింద యేడాదికి రూ.20 వేలు సకాలంలో ఎరువులు పంపిణీ పంటలకు గిట్టుబాటు ధర కల్పన పాడి రైతులకు గోకులం షెడ్స్ పలు ప్రోత్సాహకాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ నగేష్ సలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ తహసీల్దార్ కునపరెడ్డి అనిల్ పరసా కామేశ్వరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి, పర్యావరణ, పశుసంపద పరిరక్షకుడు "కాటమ రాజు"...

● అఖిల భారత కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ చింతల మోహన్ రావు

విజయవాడ/మహానంది,మే 7 (వార్తాప్రభ) : ప్రకృతి, పర్యావరణ, పశు సంపద పరిరక్షకులుగా ఇతర ప్రాణులను జంతువులను సమాన దృష్టితో కాటమరాజు చూసే వారు ఆని ఒక రాజు అయినప్పటికీ ఆయనను పూజిస్తే వర్షాలు కురిసి ప్రకృతి సస్యశ్యామలంగా మారుతుంది అని అఖిలభారత కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ చింతల మోహన్ రావు యాదవ్ పేర్కొన్నారు. మహానంది మండలం శ్రీ నగరం గ్రామం సమీపంలో దొరి బావి వద్ద వెలసిన పురాతన కాటమరాజు విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. దొర్రి బావి వద్ద ఉన్న అతి పురాతనమైన కాటమరాజు విగ్రహం నేటికీ దర్శనమిస్తున్నది. ఇక్కడ గతంలో పెద్ద సంఖ్యలో రైతులు గ్రామస్తులు కాటమరాజుకు జంతుబలులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి దొరి బావి గంగమ్మ వద్ద పూజలు నిర్వహించేవారు. కాటమరాజు విగ్రహానికి ఎంతో విశిష్టత ఉంది. ఆలయానికి వెళ్లే రహదారి ఆలయ స్థలం కబ్జాకు గురి కావడంతో నేడు కనుమరుగైనది. అఖిల భారత కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షకుడైన కాటమరాజును ప్రతి ఒక్కరూ పూజించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూర్వం దొర్రి భావి వద్ద సుమారు 10 ఎకరాల బంజర్ పొలము ఉండేది. కాలక్రమంగా స్థానిక ఆక్రమణదారులు కాటమరాజు భూమితో పాటు దొర్రి భూమిని మరియు రస్త భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నడంతో కాటమరాజు ఆలయం కనుమరుగైనదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి దురాక్రమనకు గురైన 10 ఎకరాల పొలాన్ని గుర్తించి ఆలయానికి వెళ్లే రహదారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి భూ కబ్జాదారుల నుంచి విముక్తి కలిగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు జనరల్ సెక్రెటరీ బి. నాగన్న యాదవ్, కోశాధికారి డాక్టర్ బండారు నాగేశ్వరరావు, కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కాజా శ్రీనివాసు, శివ, రమణయ్య పలువురు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సత్కారం

తిరువూరు,మే 7 (వార్తాప్రభ) : 10పరీక్షల్లో . ప్రతిభ చాటిన. మున్సిపల్ కమిషనర్ ముద్దుల తనయ ఏంజిలిక .ఇటీవల విడుదలైన పది పరీక్షల్లో ....తిరువూరు మున్సిపల్ కమిషనర్ మనోజ కుమార్తె ఏంజిలిక 600కు గాను 590 మార్కులు సాధించి .శ్రీచైతన్య స్కూలు మరియు జన్మ నిచ్చిన తల్లి దండ్రులకు మంచి గుర్తింపు తెచ్చిందిఈ సందర్భంగా చి : ఏంజిలిక తండ్రి పోలీస్ ఉద్యోగం చేస్తున్న.. తెలంగాణ లోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పి ఆద్వర్యంలో చి. ఏంజిలిక కు మెమెంటో మరియు ప్రశంస పత్రం అందజేసిన ఎస్పీ అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని ఎంజిలిక కు ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు.

నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బోడె

కంకిపాడు,మే 7 (వార్తాప్రభ) : పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడు మండలం, కంకిపాడులో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవనం పనులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పరిశీలించారు. ఈనెల 11వ తేదీన హోం మంత్రి వంగలపూడి అనితా, డిజిపి గుప్తా, చేతుల మీదగా నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది, భవన నిర్మాణ పనులను, ఏర్పాటులను ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యాధునికంగా, సర్వహంగులతో నిర్మించిన మూడంతస్తు భవనం కృష్ణా జిల్లాలో అత్యున్నతంగా ఉండే విధంగా నిర్మించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ మురళీకృష్ణ, ఎస్ .ఐ సందీప్, టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ, టిడిపి నాయకులు కోయ ఆనంద్, వీరంకి శ్యాము, మన్నె శ్రీనివాస్ రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడు గవర్నర్ వ్యవహారం హాస్యాస్పదం

జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)కొత్తగూడెం: తమిళనాడు గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని హాస్యాస్పదంగా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన తమిళనాడు రాష్ట్ర ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని,ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు!!?.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి గవర్నర్ వ్యవస్థను పూర్తిగా రాజకీయ మయం చేశారని విమర్శించారు.2017-2018 లో గోవా,మణిపూర్, మేఘాలయ,కర్ణాటకలలో జరిగిన పరిణామాలను గుర్తుచేశారు.అప్పట్లో ముందు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చి,తర్వాత అసెంబ్లీలో ఫ్లోర్ టెస్ట్ నిర్వహించారని అదేవిధంగా ఇప్పుడు తమిళనాడులో కూడా విజయ్ కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.టీవీకే పార్టీకి దాదాపు మెజారిటీ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వడంలో గవర్నర్ ఎందుకు వెనకడుగు వేస్తున్నారని గవర్నర్ ఈ విధంగా వ్యవహరించడంలో బీజేపీ పాత్ర లేదా అని ప్రశ్నించారు.రాజ్యాంగ హక్కులు రాజకీయ నాయకులకు మాత్రమే కాదని,ప్రజలకు కూడా తెలుసన్నారు.ఇప్పటికైనా గవర్నర్ విజయ్ కి ప్రభుత్వం ఏర్పాటు చేసే మొదటి అవకాశం ఇవ్వాలని,108 మంది ఎమ్మెల్యేలతో టీవీకే అతిపెద్ద పార్టీగా నిలిచిందని,విజయ్ మాత్రమే ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు వచ్చారని,మరే ఇతర పార్టీలు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ను కోరనప్పుడు గవర్నర్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారని,గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్ వ్యవస్థను వాడుకుంటుందని విమర్శించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,ధనుంజయ్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

సభ్యుల సహకారంతోనే సొసైటీ ముందడుగు

ఎండి నరేంద్ర కుమార్

హైదరాబాద్ : మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) దిసిటిజన్ కోపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం మల్కాజిగిరి సర్కిల్ హనుమాన్ పేట కమ్యూనిటీ హాల్లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి సొసైటీ ఎండి నరేంద్ర కుమార్ హాజరై మాట్లాడుతూ అందరూ సభ్యుల సహకారంతోనే సొసైటీ ముందడుగు వేస్తుందని తెలిపారు ఎవరికీ ఏ సమస్య వచ్చినా సొసైటీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమిష్టి కృషితో మరింత ముందుకు వెళ్దామని వివరించారు. ఈ ఏడాది రూ. 500 కోట్ల కార్యకలాపాలు సాగించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రాజు డైరెక్టర్లు ఏ సోమలింగం గౌడ్, లావణ్య రేఖ, బ్రాంచ్ మేనేజర్ ఎస్ ఎం పీరాన్, ఖాతాదారులు ఏ. వీ స్వామి, నూర్, శంకర్ రావు , హనుమాన్ పేట కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

గాజులరామారం, మే, 7 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని హనుమాన్ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైలం గౌడ్ కుమారుడు హనుమాన్ మాలధారణ చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి హనుమాన్ మాలధారణలో ఉన్న స్వాములతో కలిసి ఆంజనేయ స్వామికి పాలాభిషేకం చేశారు. స్వాముల భజనలు, మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి పూలహారాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలధారణ చేసిన తన కుమారుడికి మరియు మాలధారులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు మరియు గాజులరామారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం హనుమాన్ నామస్మరణతో మారుమోగింది.

ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు!!

● మోడీ సభకు భారీగా తరలిరండి ● కందుల సంధ్యారాణి

పెద్దపల్లి/ గోదావరిఖని: మే 7 (వార్తాప్రభ ప్రతినిధి) గోదావరిఖని అడ్డగుంటపల్లి శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు ఘన స్వాగతం పలికారు. మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు వస్తున్న మోడీ రాక ప్రజలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్‌లో తీసుకోబోయే కీలక నిర్ణయాల నేపథ్యంలో ఈ సభ ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. పరేడ్ గ్రౌండ్లో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్తారని తెలిపారు. తెలంగాణ ప్రజలు సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు దిశగా ప్రధాని దిశానిర్దేశం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, రాజకీయ ఉత్సాహంతో సాగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, సిలారపు కళ్యాణ్, మదరబోయిన రాకేష్, హనుమాన్ల వెంకటేష్, దామోదర అయ్యగారు, సూర్యదేవర జ్యోతి, పల్లె రాణి, శమంతకమణి, శైలజా, వినయ్, సాయి, బిన్న, బంటి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కార్పొరేషన్ వద్ద బిజెపి ముట్టడి!!

● ఒక్క రూపాయి దహన స్కీము పునరుద్ధరణ డిమాండ్ ● 120 కుటుంబాల జీవనోపాధి సంక్షోభం ● 26 లక్షల బిల్లులు వెంటనే విడుదల చేయాలి ● కాసిపేట శివాజీ పేదల సమస్యలపై ఆగ్రహం ● సోమారపు లావణ్య జన మరణ ధ్రువీకరణ పత్రాలపై డిమాండ్

పెద్దపల్లి/ గోదావరిఖని: మే 7 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద బిజెపి ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం ఉత్కంఠభరితంగా సాగింది. మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ మాట్లాడుతూ, గతంలో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు జరిగే స్కీము నిలిపివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ స్కీము పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ వృత్తిపై ఆధారపడిన 120 కుటుంబాలు రోడ్డుపైన పడిన పరిస్థితిని వివరించి, గతంలో చేసిన పనులకు సంబంధించిన 26 లక్షల బిల్లులు విడుదల చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి సోమారపు లావణ్య మాట్లాడుతూ, జన మరణ ధ్రువీకరణ పత్రాలను అధికారులు వెంటనే అందజేయాలని కోరారు. కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించి, ప్రజలకు మంచి పాలన అందించేందుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని పాలక పక్షాన్ని కోరారు. ఈ ముట్టడిలో మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సహా అనేక మంది పాల్గొని బిజెపి ఆందోళనకు బలాన్ని చేకూర్చారు.

అనురాగ్ చే కార్మికులకు మరియు పేదలకు ఉచిత మజ్జిగ పంపిణి

కాప్రా, మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) కాప్రా, ఎల్లారెడ్డిగూడ నందు కల "అనురాగ్" సంస్థ గ్రీష్మఋతువులో వచ్చు వేసవి కాలం సందర్భముగా వేసవి తాప ఉపశమనమును ఉద్దేశించి ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమమును బాటసారులు మరియు లేబర్స్ కొరకు గురువారం,మధ్యాహ్నం 12 . 30 ని. లకు బుగ్గ పోచమ్మ ఆలయ ప్రాంగణ పరిసరములో నిర్వహించారు .ఈ కార్యక్రమమును విశ్రాంత రిజిస్ట్రార్ , తెలంగాణ హైకోర్టు మరియు శాలివాహన కాలనీ ప్రెసిడెంట్ అయిన శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ మాట్లాడుతూ యాత్రికులకు, కార్మికులకు మరియు పేదలకు మజ్జిగను పంపిణీ చేయడం ఒక పవిత్రమైన యజ్ఞం చేయడంతో సమానం మన్నారు ఇది తపస్సును (వేడిని) మరియు తృష్ణను (దాహాన్ని) తీర్చి, ఆరోగ్యమునకు మేలు జరుగునని తెలిపారు. మరియు సైన్స్ ఉ హెల్త్ ప్రకారంమజ్జిగ ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుతమైన వేసవి పానీయం. దీని ప్రయోజనాలు అమోఘమన్నారు.సహజ శీతలీకరణ: శరీర వేడిని తగ్గించి, వడదెబ్బను నివారిస్తుందనీ,ప్రోబయోటిక్స్ సమృద్ధిగా ఉంటాయన్నారు. ఆరోగ్యానికి సహాయపడే మంచి బ్యాక్టీరియాను కలిగి ఉంటుందన్నారు.అంతే కాకఎలక్ట్రోలైట్ సమతుల్యత: చెమట ద్వారా కోల్పోయిన లవణాలు మరియు ద్రవాలను తిరిగి అందిస్తుందినీ, తేమను అందిస్తుందన్నారు. తేలికైనదనీ, 90% నీరు, సులభంగా జీర్ణమవుతుందన్నారు. డీహైడ్రేషన్ను నివారిస్తుందనీ,కాల్షియం, బి12 ఉ పొటాషియం సమృద్ధిగా ఉంటాయనీ అంతే కాక ఎముకలను బలపరుస్తుందనీ మరియు అలసటను తగ్గిస్తుందన్నారు.ఈకాలంలో శీతల పానీయాల వలె కాకుండా, మజ్జిగలో అదనపు చక్కెర లేదా రసాయనాలు ఉండవన్నారు.. జీలకర్ర, కరివేపాకు ఉ ఉప్పుతో కలిపిన ఒక గ్లాసు మసాలా మజ్జిగ వేసవికి ఉత్తమమైన ఓ.ఆర్.ఎస్.అని డా.రామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో అనురాగ్ సిబ్బంది మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.600 మజ్జిగ పాకెట్స్ ను పంపిణి చేసారని నిర్వాహకులు తెలిపారు .

వైన్ షాప్ ల వద్ద ట్రాఫిక్ కష్టాలు.... చర్యలు తీసుకోండి.

జిల్లా సిపిఐ ఇంచార్జ్ తోటపల్లి శంకర్.

జవహర్ నగర్ మే 7: (వార్తా ప్రభ)జవహర్ నగర్ ప్రధాన రహదారుల వద్ద ఉన్న వైన్ షాపుల దగ్గర అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను నివారించడని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను సజావుగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని వివిధ వైన్ షాప్ ల వద్ద ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన ల పై సిపిఐ ఆధ్వర్యంలో జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ కు గురువారం తోటపల్లి శంకర్ పార్టీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నిలపడం వల్ల అటుగా వెళ్లే బస్సులు ఇతర వాహనాలు నిలిచిపోతున్నాయని ముఖ్యంగా పాదచారులు నడవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జవహర్ నగర్ పోలీస్ ట్రాఫిక్ నిర్వహణ బాగానే ఉన్నప్పటికీ ఈ నిర్దిష్ట ప్రాంతాల్లో వైన్ షాప్ ల యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వైన్ షాపుల యాజమాన్యాలు పార్కింగ్ సౌకర్యం కల్పించకుండా రోడ్లను ఆక్రమించడం చట్టం విరుద్ధమని తక్షణమే పోలీసులు స్పందించి సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప నాయక్, గిరి ప్రసాద్ నగర్ కార్యదర్శి కొండా సత్యం సాగర్, ఏఐటీయూసీ నాయకులు అంబాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

రాష్ట్ర స్థాయిలో సైనిక్ సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ విద్యార్థి

భద్రాద్రి కొత్తగూడెం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)జూలూరుపాడు మండల కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు గల సాయి ఎక్సలెంట్ స్కూల్ లో సోడే నరేంద్రనాథ్ భగవత్ అనే విద్యార్థి సైనిక్ పాఠశాలలో సీటు సాధించాడు. గురువారం పాఠశాల డైరెక్టర్ జక్కుల శివకుమారి విద్యార్థిని అభినందించి స్వీట్ తినిపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్లో సైనిక్ సీటు రాష్ట్ర స్థాయిలో సాధించి మండలానికి మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థి నరేంద్రనాథ్ భగవత్, తండ్రి శ్రీ రాములును అభినందించారు. సైనిక్ సీటు కోసం విద్యార్థి పట్ల శ్రద్ధ కలిగి కృషిచేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు ఇంకా కాంపిటేటివ్ పరీక్షల్లో సాయి ఎక్సలెంట్ స్కూలు మరెన్నో విజయాలు సాధించాలని ఆశా భావం వ్యక్తం చేశారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,రాష్ట్ర స్థాయిలో పేరు గడించినందుకు విద్యార్థిని మరియు తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, నభీన, ప్రశాంతి, విద్యార్థిని తండ్రి సోడే శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం-ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మే 7 (వార్తాప్రభ): హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన చిర్రా సాంబయ్య కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎం ఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన రూ.2,50,000/- ఆర్థిక సహాయానికి సంబంధించిన సీ ఎం ఆర్ ఎఫ్ -ఎల్ ఓ సీ మంజూరి పత్రాన్ని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరంగా నిలుస్తోందన్నారు.ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్నహస్తంలా నిలుస్తోందని, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అభాగ్యులకు ఈ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.వైద్య చికిత్సకు సహకారం అందించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జంగయ్య యాదవ్,కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చిలుకు స్వామికి ఘన సత్కారం

హైదరాబాద్ : మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కాలేజీ ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ కు తెలంగాణా ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా' శ్రమ శక్తి ' అందుకొన్న సందర్భంగా డాక్టర్ చిలుకు స్వామి ని సౌత్ సెంట్రల్ రైల్వేఅజ్దూర్ యూనియన్ , ఆల్ ఇండియా పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జనరల్ సెక్రటరి యుగంధర్, స్వామి సేవలను కొనియాడారు. ఎలక్ట్రికల్ బ్రాంచ్ సభ్యులు పి బి ఎన్ ప్రసాద్, జెడ్ ఆర్ యూ సీ సీ మెంబెర్ నూర్ డాక్టర్ స్వామి కి అభినందనలు తెలిపారు. అరుణ్ కుమార్, బాబు రావు ఉదయ్ రాయ్ తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎడిటోరియల్

ఏపీలో.. జిల్లాల వారీగా ఎవరి 'బలం' ఎంత.. ?

వచ్చే ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రంగం రెడీ అవుతోంది. వాస్తవానికి 2029 ఎన్నికలకు రెండున్న రేళ్లకు పైగా సమయం ఉన్నప్పటికీ.. ఇప్పటి నుంచే గెలుపు గుర్రం ఎక్కేందుకు కూటమి పార్టీలు సిద్ధమ వుతున్నాయి. సామాజిక వర్గాల వారీగా.. జిల్లాల వారీగా కూడా బలాన్ని లెక్కించుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఏ జిల్లాలో ఎవరికి ఎంత బలం ఉంది? ఎక్కడ ఎవరికి ఎక్కువ స్థానాలు ఇస్తే విజయం దక్కించు కునేందుకు అవకాశం ఉంటుందన్న విషయంపై ఆరా తీస్తున్నారు. సీమలో టీడీపీ-బీజేపీలకు బలం కనిపిస్తోందని ఒక టాక్ నడుస్తోంది. టీడీపీకి సంస్థాగతంగా సీమలో బలం ఉంది. అయితే.. ఇటీవల కాలంలో చిత్తూరు, అనంతపురంలో బీజేపీ కూడా బాగానే విస్తరిస్తోంది. పార్టీ తరఫున కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. కడపలోనూ ఆ పార్టీకి బలమైన నాయకత్వం ఉంది. వీరిని సరైన దిశలో నడిపించడం ద్వారా సీమలో బీజేపీని విస్తరించాలన్న వ్యూహం కనిపిస్తోంది. దీనికి టీడీపీ కూడా కలసి వస్తే.. అనూహ్యంగా ప్రత్యర్థి పక్షం వైసీపీకి షాకివ్వవచ్చని భావిస్తున్నారు.ఇక, కోస్తాంధ్ర సహా.. నెల్లూరు తదితర ప్రాంతాల్లో టీడీపీ విజృంభిస్తోంది. అయితే.. నాయకుల మధ్య సమన్వయం కొంత లోపంగా ఉన్నప్పటికీ.. దీనిపైనే ఎక్కువగా కసరత్తు చేస్తున్నారు. దీనిని సాధించి.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా.. కృష్ణా, నెల్లూరు వంటి కీలక జిల్లాల్లో జనసేనం టీడీపీని బలోపేతం చేయాలని నిర్ణయించారు. తద్వారా.. సామాజిక వర్గాల వారీగా.. ఇక్కడ బలం పెంచుకునేందుకు అవకాశం ఉంటుంది. దీనిపైనా పార్టీలు దృష్టి పెట్టాయి ఇక, అందరికీ కీలకమైన ఉత్తరాంధ్రలో జిల్లాల వారీగా రాజకీయాలు చేయాలనే సూచనలు వస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరంలో జనసేనంటీడీపీ ఉమ్మడిగా ముందుకు సాగితే.. మరింత బలం పెంచుకు నేందుకు అవకాశం ఉంటుంది. గత ఎన్నికల్లో అది నిరూపణ కూడా అయింది. ఇక, విశాఖలో మూడు పార్టీలూ కలిసి ముందుకు సాగితే.. వైసీపీకి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇలా.. జిల్లాల వారీగా పార్టీల బలాబలాలను, సామాజిక వర్గాల సమీకరణలను కూడా అంచనా వేసుకుని ముందుకు సాగేలా ప్లాన్ చేస్తున్నారు.

ఐదేళ్లు అధికారంలో ఉండి కేవలం స్టిక్కర్లు రాజకీయం చేసిన ఘనత వైసిపి దే

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్ ఎస్ బేగ్

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)కేంద్రంతో ఒప్పించి రైల్వేజోన్ సాధించిన చంద్రబాబు ని విమర్శించడం వైసీపీ యొక్క అజ్ఞానానికి నిదర్శనం. ఆంధ్రుల ఆత్మగౌరవ విశాఖ రైల్వే జోన్ అని నినదించిన టీడీపీ ఎంపీలు నేడు సాధించి చూపించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పట్టని వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో ఉత్తరాంధ్రను దోచుకునేందుకు భూములు పంచుకునేందుకు మాత్రమే వినియోగించుకుందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్ ఎస్ బేగ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కానీ ఈ ప్రభుత్వం ఇరవై రెండు నెలల పాలన లోనే దాదాపు 19 వేల కోట్లు రైల్వే బడ్జెట్లో నిధులు సాధించిన ఘనత చంద్రబాబు నాయుడు దని గమనించాలి.రైల్వే జోన్ ఇచ్చారు కానీ ఆదాయం వచ్చే రైల్వే లైన్ ఇవ్వలేదంటూ వైసీపీ చేస్తున్న వాదనల్లో కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చేస్తున్న ప్రచారం మాత్రమే అని బేగ్ ధ్వజమెత్తారు. కొత్త రైల్వే జోన్ ఏర్పడినప్పుడు పరిపాలన సౌలభ్యం కోసం పాత డివిజన్ల ను పునరు వ్యవస్థీకరించడం సాధారణం అని అన్నారు.వాల్తేరు డివిజన్ లోని మెజారిటీ భాగం విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పడే జోన్లోనే ఉంటుంది, కొత్త డివిజన్ గా మారడం వల్ల అడ్మినిస్ట్రేషన్ వేగవంతమవుతుంది, డివిజన్లో మార్పు వల్ల రాష్ట్రానికి వచ్చే ఎటువంటి నష్టం ఉండదని అన్నారు.విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం, వంటి ప్రధాన పార్టీలన్నీ ఇప్పుడు మన జోన్ పరిధిలోకి వస్తాయి. దీని వల్ల వచ్చే ఆదాయం దేశంలోనే అత్యధికంగా ఉంటుందన్నారు.రైల్వేజోన్ వల్ల వేల సంఖ్యలో కొత్త ఉద్యోగాలు, డెవలప్మెంట్ వస్తుందని, గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులకు ఎంపీలు లోక్ సభ రాజ్యసభలో మద్దతు ఇచ్చారు, కానీ రాష్ట్రానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు కానీ నిధులు సాధించడం లో విఫలమయ్యారని మండిపడ్డారు.గత ఐదేళ్ల పాలనలో వైఎస్ఆర్సిపి ఎంపీలు ఎన్ని నిధులు తెచ్చామని చెప్పుకోలేని దౌర్భాగ్య పాలనను సాగించాడు అని, 22 మంది ఎంపీలతో చక్రం తిప్పుతా అంటూ ప్రగల్భాలు పలికిన గత పాలకులు కనీసం భూ సేకరణ కూడా చేయలేదు అనేది వాస్తవమని వైకాపా నేతలు గుర్తుంచుకుంటే మంచిదన్నారు.ఉత్తరాంధ్ర అభివృద్ధి చంద్రబాబు పాలనలో, నారా లోకేష్ నాయకత్వంలో పరిగెడుతుందని, విశాఖలో లక్షల కోట్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను అందిస్తు న్నారు, భోగాపురం ఎయిర్పోర్ట్ అంతర్జాతీయ విమానాశ్రయం ట్రైల్ రన్ పూర్తి చేసి 70 శాతం పూర్తిచేసారు. శ్రీకాకుళం విశ్వవిద్యాలయం ఏర్పాటు, అరకు కాఫీ సాగు విస్తీర్ణం, గ్రీన్ ఫీల్డ్ పోస్టల్ హైవే ఇలాంటి సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ వెనుకబడిన ఉత్తరాంధ్ర ఒక గుర్తింపు తెచ్చే విధంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాలన సాగిస్తున్నారని ఆ విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకుంటే బాగుంటుంది అని హితవు పలికారు.

రానున్న వర్షాకాలం దృశ్య నగరంలోని డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేస్తున్నాం

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)రానున్న వర్షాకాలం దృశ్య నగరంలోని డీసిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా రమేష్ హాస్పటల్ రోడ్డు, గురునానక్ కాలనీ రోడ్, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, పంట కాలువ రోడ్డు, పటమట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో చేయాలని, ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ పనులను అధికారులు పర్యవేక్షిస్తుండాలని, వర్షాకాలం లో రోడ్డుమీద నీటి నిల్వలు ఉండకుండా ఉండాలంటే డీసిల్టింగ్ ప్రక్రియ ఇప్పుడు పూర్తిస్థాయిలో చేస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు. తదుపరి ఆటోనగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించి, వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్ కు తరలించేరా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట లో గల అన్న క్యాంటీను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడికి వచ్చిన ప్రజలకు ఆ అన్న క్యాంటీన్లో ఉన్న వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వసతులన్నీ చాలా బాగున్నాయి అని వారు తెలుపగా, సంతృప్తి చెందారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆహారంలో నాణ్యత, త్రాగునీటి సరఫరా, అన్న క్యాంటీన్లో గల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తమకు నివేదికను సమర్పిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, సుప్రింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ ధర్మ రక్షణ కోసం గ్రామ ధార్మిక సమితి సమావేశాలు

చెరుకుపల్లి మండలం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)సమరసత సేవ ఫౌండేషన్ గొల్లపల్లి రామాలయం గూడవల్లి రామాలయాలలో గ్రామ ధార్మిక సమితి లను ఏర్పాటు చేసి గ్రామ ధార్మిక సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ ధర్మ రక్షణకు కృషి చేయాలని హిందువులలో ఐక్యతను చేస్తూ దేవాలయాలలో నెలవారి కార్యక్రమాలైనా సత్సంగము సామూహికహారతి, ఏకాదశి నగర సంకీర్తనలు, వారం వారం భజనలు నిర్వహించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు చింతల మురళీకృష్ణ, గురు లక్ష్మి, సుబ్బారావు, కృష్ణారావు, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్లానింగ్ విభాగానికి ప్రత్యేక శిక్షణ APDPMS ట్రైనింగ్ 2.0 కార్యక్రమం



విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజలకు పట్టణ ప్రణాళిక సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా మరియు సులభతరంగా అందించాలనే లక్ష్యంతో పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్లానింగ్ విభాగ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ APDPM ట్రైనింగ్ 2.0 కార్యక్రమాన్ని గురువారం విజయవాడలో నిర్వహించారు.రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం, వన్‌టౌన్‌లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాఫ్ట్ టెక్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సంధ్య శిక్షణనిచ్చారు . ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన భవన నిర్మాణ ప్లాన్ల పరిశీలన, అభివృద్ధి అనుమతుల జారీ ప్రక్రియ, ఆన్‌లైన్ సేవల సమర్థ వినియోగం, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై నిపుణులు సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే నగరాభివృద్ధి, ఆధునిక పట్టణ ప్రణాళిక విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానం, సేవల సరళీకరణ తదితర అంశాలపై కూడా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీడీ రాజమండ్రి జి. సుబ్బారావు, ఏపీ సీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్లు, ఎల్‌టీపీ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, NAREDCO, CREDAI, BAI ప్రతినిధులు, సాఫ్టెక్స్ సంస్థకు చెందిన సంధ్య మరియు ఆమె బృందం, విజయవాడ నగరపాలక సంస్థ ప్లానింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

షరతులులేని మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

జనగణన, డీ లిమిటేషన్‌తో మోటి మాయాజాలం
బీజేపీ ఓట్ల లబ్ధి రాజకీయాలు
కదంతొక్కిన 'మహిళా సంఘాల ఐక్యవేదిక 2కే రన్'
కేంద్ర మోసపూరిత విధానాలపై మహిళా నేతల ధ్వజం

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)జనగణన, డీలిమిటేషన్ వంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే వాక్ మారుమ్రోగింది. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బందర్‌రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మృతివనం వరకు మహిళా నాయకులు, మహిళలు భారీ ప్రదర్శనగా తరలివచ్చి..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలపై తూర్పారబట్టారు. మహిళలు అడుగడుగునా కదం తొక్కుతూ, వారి హక్కుల పరిరక్షణ కోసం గళమెత్తారు. మహిళా రిజర్వేషన్ల అమలులో కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వక కాలయాపనకు పాల్పడుతోందని, జనగణన, డీలిమిటేషన్‌లకు బిల్లును ముడిపెట్టి మహిళల రాజ్యాంగబద్ధ హక్కులను అణచివేసే కుట్ర సాగుతోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మహిళా సాధికారత పేరుతో మాయమాటలు చెప్పే బీజేపీ ప్రభుత్వం, అమలు విషయంలో మాత్రం మోసపూరిత రాజకీయాలకు దిగుతోందని ధ్వజమెత్తారు. అనంతరం ఏపీ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దుర్గాభవానీ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న చిత్తశుద్ధి పాలక వర్గాలకు లేదని మండిపడ్డారు. మూడు దశాబ్దాలుగా మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు మహిళా రిజర్వేషన్ల కోసం నిరంతర పోరాటాలు సాగిస్తున్నప్పటికీ, ప్రతి దఫా ఏదో ఒక సాకుతో బిల్లును అడ్డుకుంటూ వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుకోసం మహిళలు రక్తంతో లేఖలు రాసిన సంఘటనలు సైతం ఈ దేశ చరిత్రలో నమోదయ్యాయని గుర్తుచేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును..జనగణన, డీలిమిటేషన్‌కు ముడిపెట్టడం ద్వారా, అది అమలు కాకుండా చేయడమే అసలు ఉద్దేశమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందినట్లు ప్రచారం చేసుకుంటూనే, దానికి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా మళ్లీ కొత్త షరతులతో ముందుకు తేవడం మహిళలను మోసగించడమేనని మండిపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాల్లో రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకోవడం, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలనే కుట్రపూరిత రాజకీయాల భాగంగానే డీలిమిటేషన్‌ను ముందుకు తెచ్చారని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే జనగణన, డీలిమిటేషన్ వంటి అడ్డంకులు లేకుండా మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, జగన్‌మోహన్‌రెడ్డి వంటి నాయకులు మహిళా రిజర్వేషన్లపై మొసలి కన్నీరు కారుస్తూ, మోదీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని ధ్వజమెత్తారు. అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ మహిళా సమస్యలపై మౌనం పాటిస్తూ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఐద్వా జాతీయ నాయకురాలు డి.రమాదేవి మాట్లాడుతూ 2010లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును పక్కనపెట్టి మళ్లీ కొత్త షరతులతో ముందుకు రావడం మహిళల హక్కులను హరించడమేనని అన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోయినా, మహిళా రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికే ఆమోదం పొందిన చట్టాన్ని అమలు చేయకుండా వాయిదా వేయడం మహిళా సాధికారతను హత్య చేయడమేనని అన్నారు. పార్లమెంట్‌లో తగిన మెజారిటీ లేదని తెలిసినా సవరణ బిల్లును తీసుకురావడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని చంద్రబాబు, జగన్‌లు కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తోందని విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నప్పటికీ నిందితులను కాపాడే ధోరణిని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తోందని ఆరోపించారు. మహిళలను అడుగడుగునా అవమానిస్తున్న ఎన్డీఏ కూటమి దేశ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో బీజేపీ ఆడిన రాజకీయ నాటకాన్ని దేశ ప్రజలు స్పష్టంగా గమనించారని, ఎన్నికల ప్రయోజనాల కోసం మహిళల భావోద్వేగాలను వినియోగించుకుని ఇప్పుడు వారిని వెన్నుపోటు పొడుస్తోందని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమంటూ కూటమి నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అత్రాస్, ఉన్నావ్, బిల్కిస్ బానో వంటి ఘటనల్లో మహిళలకు న్యాయం చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మహిళా బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని బీజేపీ ప్రయత్నించిందని విమర్శించారు. డీలిమిటేషన్‌ను అడ్డంపెట్టుకుని మహిళా రిజర్వేషన్ల అమలును నిరవధికంగా వాయిదా వేయాలనే కుట్రను ఇండియా కూటమి బహిర్గతం చేసిందన్నారు.2కే రన్‌ను మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ప్రారంభించి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ల అమలుపై మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందని విమర్శించారు. జనగణన, డీలిమిటేషన్‌లకు మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టి అమలు కాకుండా అడ్డంకులు సృష్టించడం బీజేపీ రాజకీయ స్వలాభ కుట్రలో భాగమని మండిపడ్డారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ మాట్లాడుతూ మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐప్వా రాష్ట్ర కార్యదర్శి నాగమణి, చైతన్య మహిళా సంఘం నాయకురాలు రాధ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రీదేవి, కేవీపీఎస్ నాయకుడు ఆంధ్ర మాల్యాద్రి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి అధ్యక్షత వహించగా, శ్రామిక మహిళా పోరం నుంచి ధనలక్ష్మి, ఏఐటీయూసీ నుంచి కొట్టు రమణ, సీఐటీయూ నుంచి సుబ్బారావమ్మ, జనవిజ్ఞాన వేదిక నుంచి లక్ష్మణరెడ్డి, జర్నలిస్టు వై.శాంతి, ఓర్సు భారతి, బంక ఝాన్సీ, దుర్గాసి రవణమ్మ, డి. సీతారావమ్మ, పి.రాణి, ఆర్.ఉమ, బి.శాంత, నాగూర్బీహు, అనితా షైనీ, కాజ శ్రీదేవి, కాట్రగడ్డ స్వరూపరాణి, పిన్నమనేని విజయ, కొరగంజి దుర్గాంబ, సంధ్య, గడ్డం ఝాన్సీ, దుర్గా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ వందన సమర్పణ చేశారు.

అల్లూరి సీతారామరాజు ప్రదర్శించిన దేశభక్తి, ధైర్యం, త్యాగం అందరికీ మార్గదర్శకం

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద, శుక్రవారం ఉదయం అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని కమిషనర్ ధ్యానచంద్ర నివాళులు అర్పించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు మన దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరయోధుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారని, అతని ధైర్యం, త్యాగం, దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయని, అటువంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె . అర్జునరావు, చీఫ్ ఇంజినీర్ ఇంచార్జి పి. సత్యకుమారి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్, సామ్రాజ్యం, సురేఖ, గోపాలకృష్ణ,ప్రభాకర్,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాల నాయక్, వివిధ సిబ్బంది, పాల్గొని అల్లూరి సీతారామరాజును స్మరించుకున్నారు.

నగరాభివృద్ధే ప్రథమ లక్ష్యం, ప్రజల క్షేమమే ప్రధాన ధేయం

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)నగరాభివృద్ధే ప్రథమ లక్ష్యం, ప్రజల క్షేమమే ప్రధాన ధేయంగా ప్రజా ప్రతినిధులు, వియంసి అధికారుల మధ్య సమన్వయ సమావేశాని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, సెంట్రల్ మరియు పశ్చిమ నియోజకవర్గం ప్రతినిధులతో శాఖధిపతుల సమక్షంలో ఈ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమిషనర్ ధ్యానచంద్ర విజయవాడ నగరపాలక సంస్థ లో జరుగుతున్న పనులను, స్థితిగతులను తెలిపారు. అందులో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026లో భాగంగా మూడు చెత్తబుట్టలకు బదులుగా నాలుగు చెత్తబుట్టలను వాడుతున్నామని, వేసవికాలం దృశ్య పెట్టిన 106 చలివేంద్రాలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అలాగే వర్షాకాలం దృశ్య నిర్వహిస్తున్న డిసిల్టింగ్ పనులు, అమృత్ 1.0 స్థితిగతులు, నగరపాలక సంస్థ ఆస్తులకు పై వర్తిస్తున్న కొత్త జీవో ఎంఎస్ 92, దాని ప్రకారంగా మూడు సంవత్సరాలకు వేసే 33% పెరుగుదలను ప్రతి సంవత్సరం 7% వేస్తున్నట్లు తద్వారా లీజుదారులకు అద్దె తగ్గుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ మధ్య వ్యత్యాసం లేకుండా ఉన్నా రెంటును, ఇప్పుడు గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్ కు 20% వ్యత్యాసం, సెకండ్ ఫ్లోర్ కి 30% వ్యత్యాసం ఈ జీవో ద్వారా ఉండబోతుందని తెలిపారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆదాయం పెరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అందులో భాగంగా నగరంలోని కల్యాణ మండపాలకు మరమ్మతులు నిర్వహించి వాటికి తగ్గట్టుగా ప్రజలకు అందుబాటుగా ఉండేటట్టుగా రేటును నిర్ణయించాలని తెలిపారు. నగరంలోని ప్రధాన ఉద్యానవనాలకు ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేయాలని, రోడ్లు వేసే ముందే డ్రైన్ పనులన్నీ పూర్తి చేసుకొని రోడ్లు, డ్రైన్లు, పేవర్ బ్లాక్ అన్ని ఒక్కసారిగా వేసేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే స్టేషన్ కి వెళ్లే దారిలో ఉన్న బి ఆర్ టి ఎస్ రోడ్డు చివరి భాగంలో ఫుడ్ కోర్ట్ ని ఏర్పాటు చేయాలని అలాగే పాలిటెక్నిక్ కాలేజ్ సర్వీస్ రోడ్డు వద్ద గల గ్రీన్ స్పేస్ లో దారి, లైటింగ్ ఏర్పాటు చేసి ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాం వాటర్ డ్రైన్ స్థితిగతులను తెలుసుకున్నారు రానున్న వర్షాకాలం దృశ్య రోడ్డు మీద నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా తీర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కొండ ప్రాంత వాసులకు రక్షణగా ప్రమాదకరమైన ప్రదేశాలలో కంచెను ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో కొండపై నుంచి వచ్చే నీరుకు ఒక ప్రత్యేక కాలువను ఏర్పాటు చేసి తద్వారా మేజర్ కాలువలోకి కలపాలని కోరగా, స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాజెక్ట్ డి పి ఆర్ లో భాగంగా అది కూడా ఉందని అధికారులు తెలిపారు. నగరపాలక సంస్థ కళ్యాణ మండపాలలో కేవలం వివిధ సిబ్బందికి మాత్రమే కాకుండా అక్కడ ఉండే స్థానికులకు కమిటీ సభ్యులుగా ఉంచి కళ్యాణ మండపాల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తే నగరపాలక స

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు రెవెన్యూ అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

ఏలూరు - శనివారాపుపేట-1 స్వర్ణవార్డు సచివాలయంలో "వన్ మంత్, వన్ విలేజ్, 4విజిట్స్" కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ

ఏలూరు, మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక శనివారాపుపేట-1 స్వర్ణవార్డు సచివాలయంలో గురువారం "వన్ మంత్, వన్ విలేజ్, 4 విజిట్స్" కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు నుండి జిల్లా జాయింటు కలెక్టరు అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం "వన్ మంత్, వన్ విలేజ్, 4 విజిట్స్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా భూవివాదాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, భూ రికార్డులు సవరణ, తదితర ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలను గ్రామంలోనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ ప్రజలు, రైతులు కార్యాలయాలు చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సమస్యలు శాశ్వత పరిష్కారం చూపడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయడం, పెండింగు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు రెవెన్యూ అధికార్లు, సిబ్బంది సమస్వయంతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందిస్తారని అన్నారు."వన్ మంత్, వన్ విలేజ్, 4విజిట్స్" కార్యక్రమంలో ఈ రోజు మొదటి కార్యక్రమాన్ని శనివారాపుపేటలో ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు అధికారి జి.వెంకట నాయుడు, తహశీల్దారు కె.గాయత్రీదేవి, వివిధ శాఖలు అధికారులు, స్వర్ణవార్డు ఉద్యోగులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎండల వేళ దాహార్తికి చల్లని ఉపశమనం..

కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..

మచిలీపట్నం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం నగరంలోని కోనేరు సెంటర్ వద్ద ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ఎండల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి చల్లని ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొల్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కోనేరు సెంటర్ పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే వాహనదారులు, కార్మికులు, సాధారణ ప్రజలు మజ్జిగ సేవించి ఉపశమనం పొందుతున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే కొల్లు ఫౌండేషన్, వేసవి కాలంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం



పెనుగంచిప్రోలు, మే 7(వార్త ప్రభ) పెనుగంచిప్రోలు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం పెనుగంచిప్రోలు లో మండల పరిషత్ అధ్యక్షులు మార్కపూడి గాంధీ అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశములో మండలపరిషత్ అభివృద్ధి అధికారి జీ.శ్రీను ,జడ్పీటీసీ ఊట్ల నాగమణి , వైస్ ఎంపీపీ గుంటుపల్లి శ్రీనివాసరావు , వివిధ శాఖల మండల స్థాయి ప్రభుత్వ అధికారులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులతో ఎంపీపీ గాంధీ శాఖాపరమైన పనుల గురించి రివ్యూ చేయడమైనది.ముఖ్యంగా వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య రాకుండా చూడమని అధికారులకు తెలిపారు.తదుపరి పదవి కాలం పూర్తి చేసిన మాజీ సర్పంచ్ ల ను ఘనంగా సన్మానించారు. తదుపరి మండలం లో 10 వ తరగతి లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులుచింతల సంజన (576 మార్కులు), ముసిబోయిన ఉమా (562 మార్కులు)నాయుడు సాయి వినూత్న (561 మార్కులు) తెచ్చుకున్న జెడ్.పి.బాలుర హై స్కూల్ విద్యార్థులను ప్రైజ్ మణితో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ. ఓ. సిద్ధారెడ్డి,ఎం ఈ ఓ రవీంద్రర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి..

మచిలీపట్నం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గురువారం మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే. చంద్రశేఖర రావుతో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన దేశభక్తి, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అధికారులు పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, యువత వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు.

అవినీతిపై ప్రశ్నించకుంటే భవిష్యత్తు ప్రశ్నార్థకమే...!

- **ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంతో పోరాడాలి**
- **రాయలసీమ ఎత్తిపోతల పథకం రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**

ఆత్మకూరు మే 07 (వార్తప్రభ)అమరావతి అభివృద్ధి పేరుతో అసమాన ఖర్చులు చేస్తున్నారు, అవినీతిపై ప్రశ్నించకుంటే మన పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, అదే విధంగా వేల ఎకరాల సాగు కోసం లక్షల మంది రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వం అందరం కలిసికట్టుగా పోరాడాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు ఆర్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్యత్తు కార్యాచరణపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..... జిల్లా జలనిధి సోమశిల జలాశయం ఆత్మకూరు నియోజకవర్గంలోనే ఉన్నా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో నీటిని అందుకోలేకపోతున్నారని, ముఖ్యంగా మర్రిపాడు మండలంతో పాటు ఉదయగిరి నియోజకవర్గంలోని పలు మండలాలకు సాగునీటిని అదించలేకపోయారన్నారు.ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో సరైన కాలువలు లేని కారణంగానే సాగునీటిని రైతులకు అందించేందుకు సమస్య ఏర్పడిందని, ఈ సమస్యను పరిష్కరించేందకు 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోమశిల హైలెవల్ కెనాల్ పనులను ప్రారంభించారన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అత్యంత ఎక్కువ ఆశవ్యకత ఉండేది ఆత్మకూరు, నియోజకవర్గాలకేనని అన్నారు. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో దాదాపు 5 లక్షల మంది ఉన్నారని, ప్రస్తుతం ఉన్న మంత్రి గతంలో ఎన్నోసార్లు హైలెవల్ కెనాల్ పనుల గురించి పదే పదే ప్రస్తావించారని, అధికారంలోకి వచ్చాక దాని ఊసే మరిచిపోయారని, సంగం బ్యారేజ్ కు దివంగత మంత్రి గౌతమ్ రెడ్డిపేరును కూడా తొలగించారని, బ్యారేజ్ సమీపంలో ఇసుక మాయం చేయడంతో రెండు టీయంసీల నీరు అదనంగా నిల్వ ఉంచేలా చేశారన్నారు. ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయకుండా అమరావతి పేరుతో ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోతున్నారని, మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లుగా మావిగన్ పై దృష్టి సారించాలని, అమరావతిపై పెట్టే నిధుల్లో సగం నిధులు ఈ ప్రాజెక్టలపై పడితే కోట్ల మంది రైతులకు ఉపయోగకరంగాప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు నిధులు అప్పులు చేస్తున్నారని, ప్రస్తుతం 10లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసిందని, రాబోయే మూడేళ్లలో 14 లక్షల కోట్లకు చేరుకుంటుందని, ఇప్పుడే దీనిని అడ్డుకోకుంటే మన పిల్లల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలపై గ్రామస్థాయిలో ప్రజలకు తెలియచేసి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసేలా అందరం కలసి పోరాడితేనే సాధ్యమవుతుందన్నారు.

ప్రతి ఎస్సీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త రావాలి

- **నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ తో కీలక అవగాహన ఒప్పందం**
- **ఏడాదిలోనే 2000 మందికి ఉపాధి**
- **పరిశ్రమల స్థాపన మార్కెటింగ్ రంగాలలోనూ పూర్తి సహకారం**
- **విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వెల్లడి**

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఎస్సీ యువతకు ఎంపీ కేశినేని చిన్ని శుభవార్త చెప్పారు.జిల్లా కలెక్టర్ సమక్షంలో నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ జరిగిందని ప్రతి ఒక్క ఎస్సి కుటుంబం నుంచి నుండి ఒక నూతన పారిశ్రామికవేత్త రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న నిరుద్యోగ ఎస్సీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు తానెల్లప్పుడు ముందే ఉంటానని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ఎస్సీ యువత ఆర్థికంగా అభివృద్ధి సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని ఎంపీ వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆకాంక్ష ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని లక్ష్యంతో నే తాను కూడా నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులతో చర్చలు జరిపి విజయవాడకు తీసుకువచ్చినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ సమక్షంలో నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ తో అవగాహన ఒప్పందం కుదిరిందని స్వయంగా ఎంపీ నే స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఎస్సీ యువత వ్యాపారానికి కావలసిన ఆర్థిక సహకారంతో పాటు మార్కెటింగ్ రంగంలో కూడా పూర్తి సహాయం అందిస్తామని ఎంపీ తెలియజేశారు.సుమారు 2000 మంది యువత ను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ అంగీకారం తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏ కుటుంబానికి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఎంపీ చిన్ని తెలిపారు.

లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఫ్యాటీ లివర్, హెపటైటిస్‌తో క్యాన్సర్ ప్రమాదం.

మచిలీపట్నం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ ఒకటిగా మారుతోందని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి చెందిన క్లినికల్ డైరెక్టర్ ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు పేర్కొన్నారు. గురువారం మచిలీపట్నంలో నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు..ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి వైరస్‌లు, అధిక మద్యపానం వంటి కారణాలతో లివర్ దెబ్బతింటోందన్నారు. లివర్ డ్యామేజ్‌ను "సైలెంట్ కిల్లర్"గా అభివర్ణిస్తూ, కాళ్లు వాపులు, పొట్ట ఉబ్బరం, లివర్ క్యాన్సర్ వంటి లక్షణాలు బయటపడే వరకు చాలా మందికి వ్యాధి ఉన్న విషయం తెలియదన్నారు. అప్పటికే వ్యాధి ముదిరిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలని సూచించారు. హెపటైటిస్ బి, సి వైరస్‌లు చాలామందికి తెలియకుండానే శరీరంలో ఉండి క్రమేపీ లివర్‌ను దెబ్బతీస్తాయని తెలిపారు. ముందుగానే పరీక్షల ద్వారా గుర్తిస్తే వ్యాక్సినేషన్, చికిత్సలతో ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు .అనారోగ్యకరమైన ఆహార అలవాట్ల వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. మలవిసర్జనలో మార్పులు, మోషన్‌లో రక్తం పడటం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.కొలనోస్కోపీ ద్వారా పేగుల్లోని పాలిప్స్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి తొలగించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. పాశ్చాత్య దేశాల్లో కొలనోస్కోపీ అవగాహన పెరగడంతో పెద్దప్రేగు క్యాన్సర్ కేసులు గణనీయంగా తగ్గాయని వివరించారు. యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ 2000పడకలు తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది తో అందు బాటు ధరల లో వైద్యం అందిస్తోంది ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ డీజీఎం సంతోష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ చంద్ర శేఖర్ ఎగ్జిక్యూటివ్ శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

భక్తులచే కొండలమ్మ సన్నిధిలో దుకాణాల సముదాయం....

- నేడు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ప్రారంభం...

గుడ్లవల్లేరు: **మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని వేమవర లో వేంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తులు విరాళాలతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ఇటీవల నిర్మించారు. ఈ సముదాయాన్ని గురువారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు గురువారం విలేకరులకు తెలిపారు.

నిత్యాన్నదాన పథకమునకు విరాళం

జగ్గయ్యపేట మే 7 (వార్తప్రభ) మండలము తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు హైదరాబాద్ వాస్తవ్యులు కొడాలి తారక శ్రీనాథ్ భువనచంద్రిక దంపతులు రూ.10,116/- రూపాయల విరాళముగా అందజేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదములు అందజేయుట జరిగినది అని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుమ్మా వెంకటేష్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

సంగంలో ప్రయాణికులకు కోసం చలివేంద్రం

సంగం, మే 07(వార్తాప్రభ ప్రతినిధి) : ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఆత్మకూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సంగం గ్రామంలోని గిరి ట్రేడర్స్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గిరి ట్రేడర్స్ యజమాని గిరి అనుమతితో వారి షాప్ వద్ద ఈ సదుపాయం కల్పించగా, సంగం గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ నీలం శ్రీనివాసులు సహకారంతో ప్రతి రోజు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం శివకేష్ యాదవ్, అసిస్టెంట్ మేనేజర్ సీహెచ్ రాజ కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు ఎన్ శ్రీనివాసులు, కె రఘు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో భవనాలలో విస్తృతంగా కార్డన్ సెర్చ్

ఆత్మకూరు మే 06 (వార్తప్రభ) ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో భవనాలలో ఆత్మకూరు పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల గారి ఆదేశాలతో ఆత్మకూరు డీఎస్పీ కే. వేణుగోపాల్ సూచనలతో సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐలు 6 మంది ఎస్ఐలు 50 మంది పోలీసులు పాల్గొన్నారు.. ప్రతి ఇంటిని పరిశీలించి ఇక్కడ నివసించి వారి వివరాలు తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా టిడ్కో వాసులకు సీఐ గంగాధర్ పలు సూచనలు చేశారు. గంజాయి వాడకంపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచితుల సంచారం పై సమాచారం ఇవ్వాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలంటూ స్థానికులకు సూచించారు. ఈ తనిఖీ లో సరైన పత్రాలు లేని 26 స్కూటర్లను నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

బియ్యపు గింజలతో వివిధ రకాల డిజైన్స్

విజయవాడ, మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మహాత్మా గాంధీ రోడ్డు లోని ఠాగూర్ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్ సైరాబాను చిన్నారులతో ఈరోజు ప్రత్యేకంగా బియ్యపు గింజలతో వివిధ రకాల బొమ్మలు వేసి రంగులు అద్దటం నేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇట్లాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయటం అవుతుంది. ఇలా బియ్యపు గింజలు ఉపయోగించామన్నారు. మీరు చిరుధాన్యం మీ ఇంటిలో ఉండే వస్తువు రాగులు మదనకు వస్తువులు దేనితోనైనా ఒక ఆర్ట్ వేసి వాటికి రంగులు అద్ది అందమైన చిత్రాలుగా చేయవచ్చని తెలియపరిచారు. వేసవి సెలవల్లో పిల్లలు మొబైల్ చూడకుండా క్రియేటివ్ గా ఏదో ఒక ఐటమ్ తయారు చేయవలసిందిగా కోరారు. ఇలా చేయటం వల్ల పిల్లల్లో ఆలోచన శక్తి పెరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమాదేవి, యువత, స్కూల్స్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సివిల్ సప్లైస్ అధికారుల మెరుపు దాడులు..

అక్రమ గ్యాస్ బండలు స్వాధీనం..

మచిలీపట్నం మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నం నగరంలో సివిల్ సప్లైస్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ బండ్లను స్వాధీనం చేసుకున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నారనే సమాచారం మేరకు ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా గృహ వినియోగ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల గ్యాస్ దుర్వినియోగంపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో సివిల్ సప్లైస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ప్రజల భద్రతకు ముప్పు కలిగించే విధంగా గ్యాస్ సిలిండర్ల వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ తెలిపారు.

వడ్డెర సహకార సంస్థ చైర్‌పర్సన్‌గా గుంజ రేణుక నారాయణ నియామకం

హైదరాబాద్, మే 7, (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర వడ్డెర కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గుంజ రేణుక నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గుంజ రేణుక మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నేత జానారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర కుల బాంధవుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

అభినందనలు తెలిపిన ప్రముఖులు: ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపినసంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ఎం. నారాయణస్వామి, జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి.వి. నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు మంజల రమేష్, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు వంటిపులి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ నరసింహ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కుంచపు రమా, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి ఇడిగోటి నాగేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాపెన్ గిరిబాబు, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వేముల సుధాకర్, ఉమ్మడి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇరగదిండ్ల వెంకటేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రం కుమారస్వామి.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడిగా బసవరాజ్ శ్రీనివాస్ నియామకం

గోగులపాటి కృష్ణమోహన్ హర్షం

హైదరాబాద్, మే 7, (వార్తాప్రభ) : తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడిగా ప్రముఖ సామాజిక సేవకుడు, బ్రాహ్మణ సంఘాల ఆశాకిరణం బసవరాజ్ శ్రీనివాస్ నియామకం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నియామకంపై సీనియర్ పాత్రికేయులు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ అభినందనలు తెలియజేశారు.

పేద బ్రాహ్మణులకు అండగా.. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ.. బ్రాహ్మణ సమాజ పురోభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న బసవరాజ్ శ్రీనివాస్ సరైన పదవికి ఎంపికయ్యారని కొనియాడారు. వివిధ సామాజిక సేవా సంస్థల ద్వారా ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఎందరో నిరుపేదలకు అండగా నిలిచాయని గుర్తు చేశారు. అంకితభావం కలిగిన ఆయన నాయకత్వంలో సంక్షేమ పరిషత్ ద్వారా పేద బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ ఫలాలు మరింత వేగంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడిని నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సమాచార సాంకేతిక శాఖ మంత్రి శ్రీధర్ బాబులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన బసవరాజ్ శ్రీనివాస్ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, బ్రాహ్మణ సమాజానికి దిక్సూచిగా నిలుస్తారని కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల బ్రాహ్మణ సమాజం అంతా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

రాష్ట్ర నూతన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన శ్రీనివాస్ బాబు

కూకట్ పల్లి, మే 7(వార్తాప్రభ): తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ ను వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి శ్రీనివాస్ బాబు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. గురువారం మూసాపేట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి రమేష్ ను కిలారి శ్రీనివాస్ బాబు శాలువా కప్పి పుష్పగుచ్చలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస బాబు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం,కూకట్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న బండి రమేష్ కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం హర్షనీయమన్నారు. కూకట్ పల్లి లో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బండి రమేష్ ఎంతో కృషి చెస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మరోసారి రుజువైందన్నారు.రాష్ట్రంలోని కమ్మ వర్గానికి, కమ్మ సంక్షేమ సంఘాల అభివృద్ధికి బండి రమేష్ తన వంతు కృషి చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. బండి రమేష్ కష్ట పడే తత్వానికి పార్టీలో మరిన్ని పదవులు రావడం ఖాయమని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయిలో మార్కాపురం ఖ్యాతి చాటిన వంశీధర్ రెడ్డి

జెఈఈ మెయిన్స్‌లో 93వ ర్యాంక్ సాధించిన యువ ప్రతిభకు ఘన సన్మానం.. అన్నా రాంబాబు చేతుల మీదుగా సత్కారం.. పిఎల్పి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి విజయోత్సవ సభ వైభవంగా నిర్వహణ.

మార్కాపురం, మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) ,,జెఈఈ మెయిన్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 93వ ర్యాంక్ సాధించి,మార్కాపురం ప్రాంత ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన, యువ విద్యార్థి ఉప్పలూరి వంశీధర్ రెడ్డికి గురువారం మార్కాపురంలో ఘన సన్మాన సభ నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ (పిఎల్పి) ఆధ్వర్యంలో,జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థి విజయోత్సవ సభగా మారింది. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేతుల మీదుగా విద్యార్థిని ఘనంగా సత్కరించడంతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం పందిళ్లపల్లె గ్రామానికి చెందిన ఉప్పలూరి సుధాకర్ రెడ్డి కుమారుడు వంశీధర్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వచ్చాడు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో జెఈఈ మెయిన్స్ పరీక్షలకు సిద్ధమై దేశవ్యాప్తంగా, 93వ ర్యాంక్ సాధించడం ఇప్పుడు మొత్తం ప్రాంతానికే గర్వకారణంగా మారింది. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో ఇలాంటి అరుదైన ప్రతిభ కనబరచడం పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంశీధర్ రెడ్డి సాధించిన విజయాన్ని గుర్తిస్తూ, పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ప్రత్యేకంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. ప్రతిభను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విద్య ద్వారా మాత్రమే యువత ఉన్నత స్థాయికి చేరగలదనే సందేశాన్ని ఈ సభలో బలంగా వినిపించింది. మార్కాపురం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, నాయకులు, అభిమానులు, గ్రామస్తులు హాజరయ్యారు. సభ ప్రాంగణం మొత్తం అభినందనలతో మార్మోగింది. వంశీధర్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.సభలో పలువురు నాయకులు విద్యార్థి విజయాన్ని కొనియాడుతూ మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం ఉంటే దేశ స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించగలరని అన్నారు. వంశీధర్ రెడ్డి సాధించిన ర్యాంక్ కేవలం ఒక కుటుంబానికి మాత్రమే కాదు మొత్తం ప్రాంతానికే గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. చదువుపై దృష్టి పెట్టి కష్టపడి ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నా రాంబాబు సూచించారు. గ్రామీణ యువత ఆత్మవిశ్వాసంతో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వంశీధర్ రెడ్డి విజయం మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఘన సన్మాన సభ నిర్వహించిన పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్‌ను అన్నా రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు. యువతలో విద్యాపట్ల చైతన్యం తీసుకురావడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతిభను గౌరవించడం ద్వారా సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ప్రతిభలు ఉన్నప్పటికీ సరైన అవకాశాలు, ప్రోత్సాహం లేక చాలామంది వెనుకబడుతున్నారని అన్నారు. అలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ సన్మాన సభ నిర్వహించామని చెప్పారు. వంశీధర్ రెడ్డి సాధించిన విజయం యువతకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలని పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని వంశీధర్ రెడ్డి నిరూపించాడన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో ప్రతిభ కనబరిచే యువతకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు, పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్,నాయకులు పాల్గొన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ తమ కుమారుడు సాధించిన విజయం పందిళ్లపల్లె గ్రామానికే గౌరవం తీసుకువచ్చిందన్నారు. తమ కుమారుడిని ఆశీర్వదించిన నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మొత్తం కార్యక్రమం విద్యార్థి విజయోత్సాహంతో సందడిగా సాగింది. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో వెలుగొందిన వంశీధర్ రెడ్డి పేరు ఇప్పుడు ప్రాంతవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. జెఈఈ మెయిన్స్‌లో సాధించిన ఈ అరుదైన ర్యాంక్‌తో మార్కాపురం ప్రాంత యువతలో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. వంశీధర్ రెడ్డి విజయం మరెందరో విద్యార్థులకు ప్రేరణగా మారుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్య, పట్టుదల, కృషి ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా జాతీయ స్థాయిలో చరిత్ర సృష్టించవచ్చని ఈ విజయం మరోసారి నిరూపించింది.

గుజ్జారి యల్లారావు మార్కెట్ కి మహర్దశ

రైతు బజార్ గా రూపాంతరం మార్కెట్ ని పరిశీలించిన అధికారులు

విజయవాడ పశ్చిమ మే 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ గుజ్జారి యల్లారావు మార్కెట్ సముదాయానికి మహర్దశ పడుతోంది.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో చిట్టినగర్ కలరా హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి విజయవాడ మున్సిపల్ మార్కెట్ ను రైతు బజారుగా మార్చి ఆధునికరించేందుకు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఆ యొక్క స్థలాన్ని గురువారం పరిశీలించడం జరిగినది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ మరియు ఎన్టీఆర్ డిస్టిక్ అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి బి. రాజబాబు మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఎస్టేట్ ఆఫీసర్ (ఈ ఓ) శ్రీధర్ మరియు వ్యవసాయ మార్కెటింగ్ ఇంజనీరింగ్ డి ఈ ప్రసాద్ పరిశీలించారు. స్థానికులు వివరాలు ప్రకారం ఒకప్పుడు సుమారు 35 సెంట్లు విస్తీర్ణంలో ఈ మార్కెట్ వుండేది నేడు ఆక్రమణలు పోను సుమారు 25 సెంట్లు మాత్రమే మిగిలింది .ఈ ప్రాంతంలో ఉన్న పురాతన షాపుల సముదాయాన్ని కూల్చి వేసి ఆధునిక చౌకర్యాలతో రైతు బజార్ రూపుదిద్దుకోనుంది. ఇదే కార్యరూపంలోకి వస్తే పాతబస్తీ వాసులకు వరం లాంటిదే నని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమతుల్య ఎరువుల వాడకమే వ్యవసాయానికి శ్రీరామరక్ష

జగ్గయ్యపేట మే 7 (వార్తప్రభ) మండలం లోని గరికపాడులోని డాక్టర్ కె.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వేదాద్రి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ, మరియు హైదరాబాద్‌లోని వ్యవసాయ సాంకేతిక అనువర్తన పరిశోధనా సంస్థ వారి ఆదేశాల మేరకు 'సమతుల్య ఎరువుల వినియోగం' మరియు 'మట్టి నమూనాల సేకరణ'పై ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఐ. వెంకటరెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఏటా సుమారు 8-10 మిలియన్ టన్నుల మేర భూసారం క్షీణిస్తున్న నేపథ్యంలో రైతులు విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడకుండా, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య పద్ధతిలో ఎరువులను అందించాలని సూచించారు. అనంతరం పొలంలో 'వి ' ఆకారంలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. రసాయన ఎరువుల ఖర్చును తగ్గించి నేల ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు జీవ ఎరువుల వాడకంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.

రూ.28,000 విలువైన పౌష్టికాహారం, వైద్య సహాయం పంపిణీ

జగ్గయ్యపేట మే 7 (వార్తప్రభ) కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి--ఫోర్ కార్యక్రమం భాగంగా రక్తహీనతతో బాధ పడుతున్న చిన్నారులు, నిరుపేద వయోవృద్ధులకు పౌష్టికాహారం మరియు వైద్య సహాయం అందించారు. మొత్తం రూ.25000 విలువైన సహాయాన్ని ట్రస్ట్ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన నాయకులు, వార్డ్ కౌన్సిలర్ సామినేని ప్రసాద్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు.శ్రీ స్వామి రామానంద సరస్వతి ఆశీస్సులతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు రూ.10,000 విలువైన పౌష్టికాహారం పంపిణీ చేశారు. అదనంగా, గుండె రంధ్రంతో బాధపడుతున్న జగ్గయ్యపేటకు చెందిన 10 ఏళ్ల చిన్నారి ప్రీతంకు గతంలో రూ.12,000 ఆర్థిక సహాయం అందించగా, ప్రస్తుతం నెలవారీ మందుల కోసం రూ.1,500 సహాయం చేశారు. అలాగే ఇద్దరు వయోవృద్ధులకు రూ.18,000 విలువ చేసే వినికిడి యంత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి--ఫోర్ కార్యక్రమానికి తమ ట్రస్ట్ భాగస్వామ్యం అవుతూ పౌష్టికాహార లోపం తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి దేసు రామచంద్ర సహకరించగా, వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధి సిహెచ్ కోటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలతో సహా గృహిణి అదృశ్యం.

పిఎస్ లో ఫిర్యాదు చేసిన తల్లి.

జవహర్ నగర్ మే 7: (వార్తా ప్రభ) పిల్లలతో సహా గృహిణి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సైచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బి జె ఆర్ నగర్ కు చెందిన రొయ్యల మహిమా రాణి (25) స్థానిక బిజిఆర్ కాలనీలో నివాసం ఉంటుంది. మహిమారాణి ఈనెల 7వ తేదీన కుమార్తె బ్లేస్సి కుమారుడు ప్రేమ్ జోష్వాతో ఉదయం 11 గంటలకు కారులో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిందని మహిమా రాణి గురించి చుట్టుపక్కల వెతికిన తెలిసిన వారి వద్ద వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు మహిమా రాణి తల్లి రొయ్యల లక్ష్మి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

20 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

పెనుగంచిప్రోలు, మే 7(వార్త ప్రభ) పెనుగంచిప్రోలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు మరియు శస్త్రచికిత్సలు చేయించుకుని డిశ్చార్జ్ అయ్యారు.అనంతరం వారి వైద్య ఖర్చుల బిల్లులను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేశారు.దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.11,35,057 విలువైన చెక్కులను 20 మంది బాధితులకు పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో గురువారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు..

రాష్ట్ర రజక సంఘం కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా అజయ్ కుమార్.

కూకట్ పల్లి, మే 7(వార్తాప్రభ): కూకట్పల్లి ప్రాంతానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు డాక్టర్ దాసరి రాజు. అజయ్ కుమార్ రాష్ట్ర రజక సంఘం కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులయ్యారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా గురువారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి కట్ట పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞత తెలిపారు. రజక సంఘం కుటుంబ సభ్యులకు ఆర్థికంగా రాణించెల రాష్ట్ర ప్రభుత్వశీ అందించే సంక్షేమ పథకాలు అందేల వారి ఎదుగుదలకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

-తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, మే 7(వార్తప్రభ) రైతులు పండించిన వరి ధాన్యం, పంటలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సక్రమంగా కొనుగోలు చేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరి ధాన్యం కొనుగోలు పేరుతో మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం సరిగా ఉన్న ధాన్యానికే కేజీల కేజీలు కటింగ్ విధిస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఈ అక్రమాలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్నప్పటికీ అది మాటలకే పరిమితమైందని అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు జరుగుతున్న సంచులు, హమాలీలు వంటి సౌకర్యాలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దళారీలు రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని వారి ఇష్టం వచ్చిన ధరలకు, క్వింటాకు రూ.1300 నుంచి రూ.1400కే కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని మండిపడ్డారు.మొక్కజొన్న రైతులను కూటమి ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. పక్క రాష్ట్రాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నను క్వింటాకు రూ.2400 చొప్పున కొనుగోలు చేస్తున్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిల్లర్ల దోపిడీని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

మన్యం వీరుడు అల్లూరి ఆశయాలు భావితరాలకు దిక్సూచి

– ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, మే 7 (వార్తాప్రభ) : బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ భావి తరాలకు స్ఫూర్తిదాయకం, దిక్సూచి అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహనీయుడు అల్లూరి సీతారామరాజు ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడారని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మన్యం ప్రాంత ప్రజల్లో చైతన్యం నింపి, స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా బ్రిటిష్ పాలకులపై ఆయన చేసిన పోరాటం, త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహనీయుల త్యాగాల స్ఫూర్తిని తరతరాలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

మహిళల భద్రత సామాజిక బాధ్యత..డీఎస్పీ

-కోడూరు రహదారుల వెంబడి అవగాహన ర్యాలీ

కోడూరు,మే 7 (వార్తాప్రభ) : మహిళల భద్రత, సంక్షేమం– కేవలం ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమం మాత్రమే కాదని యావత్ సమాజం కలిసికట్టుగా తీసుకోవాల్సిన సామాజిక బాధ్యతని అవనిగడ్డ డిఎస్పీ అభిషేక్ అన్నారు. గురువారం కోడూరు ప్రధాన రహదారులు వెంబడి అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ వారు మహిళల భద్రతపై నిర్వహించిన అవగాహన ర్యాలీని అవనిగడ్డ డీఎస్పీ అభిషేక్ జెండా ఊపి ప్రారంభించారు.మహిళల రక్షణ పై ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు. అనంతరం కోడూరు టీటీడీ కళ్యాణ మండపం నందు కోడూరు ఎస్ ఐ చాణిక్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. విద్య, ఉపాధి, భద్రత వంటి రంగాలలో మహిళలు సాధిస్తున్న పురోగతికి తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మహిళలు, బాలికలపై హింసాత్మక ఘటనలు, లైంగిక దాడులు, వేధింపులు, బాల్య వివాహాల నిర్మూలన,ఫోక్సో చట్టాల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చల్లపల్లి సీఐ ఈశ్వరరావు,ఘంటసాల ఎస్ ఐ చందన,నాగాయలంక ఎస్ ఐ రాజేష్,పాలకాయతిప్ప మెరైన్ ఎస్ ఐ పూర్ణ మాధురి,ఐసీ డీఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి,ఎంఈఓ రామదాసు, కోడూరు ఇంచార్జ్ తహసిల్దార్ సౌజన్య కిరణ్మయి, కోడూరు పిహెచ్సి వైద్యాధికారిని రాణి సంయుక్త, జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య ,వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు, వెన్నా ప్రసాద్,జనసేన నాయకులు కోట రాంబాబు,కాగిత రామారావు,మంగళగిరి శ్రీనివాసరావు అంగన్వాడీ టీచర్లు,మహిళ సమైక్య సిబ్బంది, పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు

హనుమాన్ జంక్షన్,మే 7 (వార్తాప్రభ) : వేసవి శిక్షణ శిబిరంలో విశ్వకవి భారత మొదటి నోబెల్ బహుమతి విజేత, జాతీయగీతం జనగణమన రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు బాపులపాడు గ్రంథాలయం నందు లైబ్రరీన్ జె సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి లైబ్రరీన్, జనవిజ్ఞాన వేదిక బాపు లపాడు మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆంగ్ల భాషకు ఎనలేని సేవ చేసిన గొప్ప భారతీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అని ఆయన జీవిత చరిత్ర ద్వారా ఎన్నో సాహిత్య విశేషాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని భాస్కర్ రావు విద్యార్థులకు వివరించారు. మహనీయుల జయంతులను నిర్వహించడం ద్వారా నేటి తరం పిల్లలు వారి అంకిత భావాన్ని పట్టుదలను దేశం పట్ల వారికున్న నిబద్ధతను తెలుపుతుందని లైబ్రరీ సుబ్రహ్మణ్యం వివరించారు.

రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు

హనుమాన్ జంక్షన్,మే 7 (వార్తాప్రభ) : కానుమోలు గ్రామంలో రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ దాన్నే దుర్గారావు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దుర్గారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు ఒక మహోజ్వల శక్తి, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం, సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే 27 సంవత్సరాలకే తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థ లను రాష్ట్రము నుంచి తరిమి కొట్టాలి!

- జర్నలిస్ట్ మీద దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కళాశాల గుర్తింపు ను రద్దు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వంకు,డా.పోతుల నాగరాజు డిమాండ్

అనంతపురం, మే 7 (వార్తాప్రభ) : రాష్ట్రములో పాలకుల అండతో కార్పొరేట్ యాజమాన్యం, సిబ్బంది విద్యార్థుల మీద, తల్లి తండ్రుల మీద, విద్యార్థి నాయకుల మీద చివరకు జర్నలిస్ట్ ల మీద దాడులు చేస్తున్నాయని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మాఫియాను ఈ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యం నడుపుతూ ఎలాంటి విలువలు లేని వీరు కేవలం వ్యాపారం కోసం తప్పా ప్రజలకు వీరి వలన ఎలాంటి ప్రయోజనం లేకుండా రాష్ట్రము ఒక టెర్రర్ ను సృష్టిస్తూ విద్యా సంస్థలను నడుపుతూ ఉన్నారన్నారు.వీరికి పరోక్షంగా రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పత్రిక యాజమాన్యం సహకరిస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకొంటున్నారన్నారు. వీరికి ఎలాంటి ప్రేమ విద్యార్థుల మీద లేదనీ కేవలం వారి తల్లి తండ్రులు కట్టే ఫీజుల మీద ఉందే వ్యామోహం తప్పా అన్నారు. ఇలాంటి విద్యా సంస్థ ల వలన రాష్ట్ర భవిష్యత్తు ప్రజల భవిష్యత్తు ప్రమాదం లో పడే పరిస్థితి ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికి అయినా ప్రభుత్వం ఇలాంటి వారిని కట్టడి చేసి సరైన నిబంధనలు అమలు చేసి, అధికారులకు పూర్తి అధికారం అప్పగించి విద్యా వ్యవస్థ ను కాపాడాలని ఇలాంటి గుండా గిరికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని శాంతి భద్రతలను పరిరక్షించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధి గా పని చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు ప్రభుత్వంను డిమాండ్ చెస్తున్నారు.

వీకేఆర్ & వి ఎన్ బి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గా కేపీ రామస్వామి నియామకం



గుడివాడ,మే 7 (వార్తాప్రభ) : పదవ తరగతి ఫలితాలు వచ్చిన నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు సరయిన నిర్ణయం తీసుకోవాలని స్థానిక వీకే ఆర్ డవి ఎన్ బి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్(గుడివాడ)కేపీ రామస్వామి అన్నారు.బందరు మండలం పిల్లంగోళ్ళ పాలెం గ్రామానికి చెందిన రామస్వామి కళాశాలకు నూతన ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఈ కళాశాలలో అధ్యాపకునిగా బాధ్యతలు నిర్వహించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య పూర్తిగా సైద్ధాంతికం రెండేళ్లు చదివిన తర్వాత మళ్ళీ ఈప్సెట్ వంటి పోటీ పరీక్షలు రాసి అందులో ర్యాంక్ సాధించి ఇంజనీరింగ్‌లో చేరాలి అని అన్నారు.అంటే మొత్తం 6 సంవత్సరాల సమయం పడుతుంది. అదే పాలిటెక్నిక్‌లో అయితే 10వ తరగతి తర్వాత 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుతోనే సాంకేతిక పరిజ్ఞానం వస్తుందని తెలిపారు.

పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతలు: త్వరిత ఉపాధి: 18 ఏళ్ల వయసులోనే ప్రభుత్వ రంగ సంస్థలైన ఏపీ జెన్ కో ఏపీ ట్రాన్సకో ఆర్ ఁబి రైల్వే డిఫెన్స్‌లో జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలకు అర్హత సాధిస్తారు. ప్రైవేట్ కంపెనీలు కూడా డిప్లొమా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి.

ప్రాక్టికల్ ఓరియెంటెడ్: పాలిటెక్నిక్‌లో 70శాతం వర్క్‌షాప్‌లు ల్యాబ్‌లు ఉంటాయి. విద్యార్థి నేరుగా యంత్రాలపై పని చేసి నేర్చుకుంటాడు. ఇది ఇండస్ట్రీకి అవసరమైన స్కిల్.

ఉన్నత విద్యకు మార్గం: డిప్లొమా పూర్తయిన తర్వాత ఈసెట్ ద్వారా హెచ్ టీ టీ పి ://బి.టెక్ లో నేరుగా 2వ సంవత్సరంలో చేరవచ్చు. అంటే ఇంటర్ ం హెచ్ టీ టీ పి ://బి.టెక్ చేసిన విద్యార్థితో సమానంగా 6 సంవత్సరాలలోనే హెచ్ టీ టీ పి //బి టెక్ పూర్తి చేస్తారు. కానీ అదనంగా డిప్లొమా అర్హత ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉంటాయి.

స్వయం ఉపాధి అవకాశాలు: ఎలక్ట్రికల్ మెకానికల్ సివిల్ ఆటోమొబైల్ ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ సైన్స్ఁడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఁడ మెషీన్ లెర్నింగ్ బ్రాంచ్‌లు చదివిన వారు సొంతంగా వర్క్‌షాప్‌లు సర్వీస్ సెంటర్లు పెట్టుకుని మంచి ఆదాయం పొందుతున్నారు. ఆర్థిక వెసులుబాటు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుబాటులో ఉంది. మధ్య తరగతి కుటుంబాలకు ఇది చాలా ఆర్థికంగా అనుకూలం.

సమాజంలో మారుతున్న దృక్పథం.. గతంలో పాలిటెక్నిక్ అంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారు చదివేది అనే అపోహ ఉండేది. కానీ ఈ సంవత్సరం నుండి .. నేటి ఇండస్ట్రీస్ కి ఉపయోగపడే ఆధునిక సిలబస్ ఁడ స్కిల్స్ జత చేసి పాస్ మార్క్ సైతం తగ్గించటం తో..ఇపుడు యావరేజ్ విద్యార్థులు కూడా ఉద్దేశపూర్వకంగా పాలిటెక్నిక్‌ను ఎంచుకుంటున్నారు. కారణం – త్వరగా సెటిల్ అవ్వాలనే ఆలోచన ప్రాక్టికల్ స్కిల్స్ మీద పెరుగుతున్న డిమాండ్. ఒక విద్యాసంస్థ అధిపతిగా నా అనుభవంలో చెబుతున్నాను – తెలివైన విద్యార్థి ఎవరైనా సరే తన కెరీర్‌ను 3 సంవత్సరాలు ముందుగా ప్రారంభించే అవకాశాన్ని వదులుకోడు. తల్లిదండ్రులు తమ పిల్లల అభిరుచి భవిష్యత్ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని పాలిటెక్నిక్ గురించి కూడా ఆలోచించాలని నా సూచన. పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు ఉంటే మా దగ్గర ఉద్యోగాలు ఉనాయి..అని ఎం ఎన్ సి ఇండస్ట్రీస్ రిక్వెస్ట్ చేస్తున్నాయంటే పాలిటెక్నిక్ చదివిన వారికి డిమాండ్ ఎంత ఉందో అర్థం అవుతుందని ప్రిన్సిపాల్ రామస్వామి తెలిపారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సబ్ మిషన్ ఎస్ ఎంఏ ఎం పథకం

–వ్యవసాయ శాఖ ఏవో రాజ్యలక్ష్మి

విస్సన్నపేట,మే 7 (వార్తాప్రభ) : రైతన్నలకు వ్యవసాయ యాంత్రీ కరణను అందించడానికి కూలీల కొరత సమస్యను అధిగమించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ఎంఎ ఎం) పథక0 ద్వారా వ్యవసాయ పనిముట్లు యంత్రాలు అందిస్తున్నారని మండల వ్యవసాయ అధికారిణి రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈ పథకం ద్వారా రైతులకు వివిధ రకాల వ్యవసాయ ఎంత పరికరాలు భారీ రాయితీపై అందిస్తున్నారని ముఖ్యంగా మహిళ రైతులకు ప్రాధాన్యత ఇవ్వటం విశేషంగా చెప్పుకోవచ్చు అన్నారు. ఒక యూనిట్ యంత్రం కొనుగోలు వ్యయం లో 60 శాతం కేంద్రశే 40% రాష్ట్రప్రభుత్వం నిధులు భరిస్తాయని సబ్సిడీలు సబ్సిడీలు క్యాటగిరీగా వారీగా మారుతాయి అని సాధారణ చిన్నా సన్న కారు మహిళా రైతులకు 60 శాతం రాయితీ ఇస్తారని పెద్ద రైతులకు 40 శాతం రాయితీ ఎస్సీ ఎస్టీ పురుష రైతులకు 60 శాతం రైతే సాధారణ పురుష రైతులకు 50% రాయితీ ఈ నిబంధనల ద్వారా ప్రభుత్వ మహిళల రైతులను ప్రోత్సహించడంతోపాటు చిన్న సన్నకారు రైతులపై ఆర్థిక భారం తగ్గించే లక్ష్యంగా ప్రభుత్వంలు ముందుకు ముందుకు వెళుతున్నాయి అన్నారు. ఈ పథకం ద్వారా రోటోవేటర్లు బ్యాటరీ స్ప్రేర్లు పెట్రోల్ పంపులు కల్టివేటర్లు పవర్ లీడర్లు పవర్ టెల్లర్లు విత్తనాలు విద్య యంత్రాలు ఇతర ట్రాక్టర్ ఆధారిత వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళా రైతులకు లక్ష విలువైన ఎంత్ర పరికరం 40 వేల రూపాయలకు వస్తుందని 60000 మాఫీ అవుతాయని ఈ పరికరాలు రైతుల శ్రమను సమయాన్ని తగ్గించడంతోపాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయని ఏఓ తెలియజేశారు. సంబంధిత రైతు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ బ్యాంకు ఖాతా నెంబరు కుల ధ్రువీకరణ పత్రం(వర్తించినచో) పాస్పోర్ట్ సైజ్ ఫోటో భూమి పత్రాలు నకలు సంబంధిత దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని ఎక్కువమంది దరఖాస్తులు చేసిన యూనిట్ లు డ్రా ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లక్కీ డీప్ తీయడం జరుగుతుందని విజేత అయిన రైతన్న లేదా మహిళా రైతు సొమ్ము కట్టవలసి ఉంటుందని తెలియజేశారు.

అంతరజిల్లా దొంగలు అరెస్టు రూ 97.5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

అమలాపురం,మే 7 (వార్తాప్రభ) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీసులు భారీ చోరీ కేసును ఛేదించి, ఇద్దరు అంతర జిల్లా దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ. 97,50,000 విలువైన భారీ బంగారు ఆభరణాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. గత ఏడాది ఆగస్టు 30, 31 తేదీల్లో కొత్తపేటలోని ఓల్డ్ బ్యాంకు స్ట్రీట్‌లో ఇంటి తాళాలు పగలగొట్టి భారీగా బంగారం, నగదు చోరీకి గురయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసిన కొత్తపేట పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారన్నారు. కొత్తపేట, అనపర్తి ప్రాంతాల్లో ఉండే పొన్నాడ రవిశంకర్ (అలియాస్ రవి/వీరబాబు) కాకినాడ జిల్లా జగన్నాధపురానికి చెందిన పైరా చిరంజీవి లను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా పలు దొంగతనాలు బయట పడ్డాయని ఎస్పీ తెలిపారు. పొన్నాడ రవి శంకర్ గతంలో సుమారు 120 ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. వైరా చిరంజీవి (అలియాస్ చిరు): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం మార్కండేయపురానికి చెందినవాడు. ఇతనిపై గతంలో ఒక హత్య కేసు కూడా నమోదైందన్నారు. నిందితుల నుంచి 646.361 గ్రాముల బంగారంఒక రియల్‌మీ మొబైల్ ఫోన్ ఒక సుజుకి యాక్సెస్ మోటార్ సైకిల్, ఒక డెల్ ల్యాప్‌టాప్ రూ. 2,100 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. వీరిద్దరూ కలిసి మూడు జిల్లాల్లో (కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి) మొత్తం 14 ప్రధాన నేరాలకు పాల్పడ్డారని ప్రధానంగా కొత్తపేట, రావులపాలెం,పేరవలి, తాడేపల్లిగూడెం, ఇరగవరం,తణుకు ప్రాంతాల్లోని ఇళ్లను టార్గెట్ చేసేవారన్నారు. వీరు సాధారణంగా ఇంటి తలుపుల టవర్ బోల్టులను తొలగించడం లేదా ఐరన్ రాడ్‌తో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడేవారని ఎస్పీ వెల్లడించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్,రావులపాలెం రూరల్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, అమలాపురం క్రైమ్ సీఐ ఎం.గజేంద్ర కుమార్, ఎస్ఐ సురేంద్ర కుమార్, సిసి ఎస్ ఎస్ ఐ లు పరదేశీ, ఏ. బాలకృష్ణ, ఏ ఎస్ ఐ సుబ్బరాజు, హెచ్ సి. వెంకట రమణ, కాన్స్టేబుల్స్ లంకాడి శ్రీను, డి. అర్జునరావు, బి. డి వి. ప్రసాద్, జి.కృష్ణ సాయి, ఏ.సుభాకర్, వి. ప్రసాద్, ఎం. హరిబాబులను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.

హనుమాన్ జంక్షన్ లో 25 వ హనుమజ్జయంతి జయంతి ఉత్సవాలను ప్రారంభించిన ఎం ఎల్ ఏ చింతమనేని

హనుమాన్ జంక్షన్,మే 7 (వార్తాప్రభ) : హనుమత్ భక్తి, సేవా నిరతి సమాజానికి ఆదర్శమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న 25 వ హనుమజ్జయంతి ఉత్సవాలను గురువారం ఉదయం ప్రారంభించారు. 7 వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు 12 వ తేదీ వరకు 6 రోజుల పాటు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ముందుగా ఆయన తన కుటుంబ సభ్యుల సమేతంగాస్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ పండితుని, కళావేదికను ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామనీత, ధర్మకర్తల మండలి చైర్మన్ వేమూరి శ్రీనివాస్రావు, దేవాలయ ఇ ఓ పితాని తారకేశ్వరరావు , క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్,వడ్డి వాసవీ దేవి,మట్టా శ్రీనివాసరావు,చింతా జగ్గారావు పావులూరి రామారావు,సుంకర సుభాష్ చంద్ర బోస్, గరికపాటి నాగేశ్వరరావు,నందిగం స్వామి,జాస్తి విజయలక్ష్మి,మరడాని రవి, పెదపాడు ఎస్ ఐ ఆర్ శ్రీను,సహా పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం ధర్మకర్తల మండలి చైర్మన్ వేమూరి శ్రీనివాస రావు దంపతులు, ఇ ఓ పితాని తారకేశ్వరరావు 1008 గులాబీ పూలతో ప్రత్యక పూజలు నిర్వహించారు.

బి.బి.ఏ. ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బత్తుల వెంకటేశ్వర్లు

విజయవాడ లీగల్,మే 7 (వార్తాప్రభ) : బెజవాడ బార్ అసోసియేషన్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బత్తుల వెంకటేశ్వర్లు లు నియమితులైనారు. అదేవిధంగా ఆడిట్ కమిటీ చైర్మన్ గా నర్రా శివ శంకర్ రావు, మరో కన్వీనర్ గా ఎన్.రాజేశ్వరి మరియు సభ్యులుగా ఏ యుగంధర్, కొట్టారీ సుబ్రహ్మణ్యం లను నియమిస్తూ విష్ణుభోట్ల లక్ష్మీనారాయణ ఉత్తర్వులను విడుదల చేశారు. గతంలో బీబీఏ కోశాధికారిగా బత్తుల వెంకటేశ్వర్లు పనిచేశారు.

జాతీయ ఫుట్ బాల్ టోర్నమెంట్ కు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

మైలవరం,మే 7 (వార్తాప్రభ) : స్థానిక లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి. బి. ఏ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం. తరుణ్ కుమార్ చత్తీస్ గడ్ లోని నారాయణపూర్ నందు నిర్వహించే అండర్ 20 ఫుట్ బాల్ జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపిక కావడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు.ఈ పోటీలను ఈనెల 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు.మైలవరంలో గత సంవత్సరం నుంచి శాప్ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న ఫుట్ బాల్ అకాడమీ నందు మైలవ రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంచి క్రీడా నైపుణ్యాలను నేర్పుతున్నారని, తద్వారా యువ క్రీడాకారులు జాతీయ పోటీలకు ఎం పిక అవుతున్నా రని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి తెలియజే శారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తరుణ్ కు అభినందనలు తెలియజేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల జాతాను ప్రారంభించిన లోకనాదం

అమలాపురం,మే 7 (వార్తాప్రభ) : వ్యవసాయ కార్మిక సంఘం 30వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకనాదం అన్నారు. అమలాపురం యూటీఎఫ్ హోమ్ వద్ద జెండా ఊపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల ప్రచార జాతాను ప్రారంభించారు.ఈ సందర్భంగా లోకనాదం మాట్లాడుతూ మే 11,12,13 తేదీలలో మూడు రోజులు పాటు అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్ గంగరాజు ఫంక్షన్ హాల్ లో 30వ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికుల ఐక్యతను బలోపేతం చేయడం, వారి హక్కులను సాధించడం లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహించనున్నట్లు అన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ , బలరాం మాట్లాడుతూ ఈ మహాసభలు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వేలాది మంది వ్యవసాయ కార్మికుల హాజరవుతారని అ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలైన కనీస వేతనాలు, సంవత్సరమంతా ఉపాధి కల్పించడం, గృహాలు,పింఛన్లు వంటి వ్యవసాయ కార్మికుల సంక్షేమంపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు ఏవి?

- నెలాంతపు ఖర్చుల బిల్లులు రాక ఇబ్బందుల్లో పంచాయితీలు...

గుడ్లవల్లేరు,మే 7 (వార్తాప్రభ) : స్వర్ణ పంచాయితీలకు చెందిన సైట్ మొరాయించటంతో జిల్లాలోని పంచాయితీల్లో నెలాంతపు బిల్లులు కాకపోవటంతో ఇబ్బందులు తలెత్తాయి. కష్ణాజిల్లాలో 486గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ స్వర్ణ పంచాయితి సైట్ తెరుచుకోవటం లేదు. కేవలం ఆ సైట్‌లో మార్పులు...చేర్పులు చేసేందుకే సైట్‌ను తెరవటం లేదన్న వాదనలు పంచాయితీ కార్యాలయాల్లో వినబడుతున్నాయి. ఈ కారణంగా కనీసం చీపురు కొనాలన్నా...డబ్బుల్లేక మైనర్ పంచాయితీలతో పాటు మేజర్ పంచాయితీలతో సహా ఆర్థిక ఇబ్బందులతో అలమటిస్తున్నాయి. ఈ కారణంగా పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు లేకుండా పోయాయి. గత మార్చి నెల నుంచే పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించటం లేదంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ప్రత్యేకాధికారుల పాలనలో నెలాంతపు ఖర్చుల బిల్లులు రాక ఇబ్బందుల్లో పంచాయితీలు ఉన్నాయి. పారిశుధ్యంతో పాటు మంచినీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ బిల్లులు ఒకటేమిటి ఎన్నో రకాల బిల్లులు కాకపోవటంతో గ్రామ కార్యదర్శులు ఈ పంచాయితి పరిపాలన సాధ్యం కాదని చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వర్ణ పంచాయితి సైట్‌ను ప్రారంభించి పంచాయితి పరిపాలనను సుగమం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. కష్ణాజిల్లాలో శుక్రవారం నుంచి స్వర్ణ పంచాయితి సైట్ తెరుచుకోనున్నట్లు జిల్లా పంచాయితీరాజ్ అధికారి ధనలక్ష్మి వివరణ ఇచ్చారు. ఇప్పటికే జిల్లాలో 350పంచాయితీల వరకు బిల్లుల నివేదికలు తమకు వచ్చాయన్నారు. గురువారమే వాటిని చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇంకా మిగిలిన పంచాయితీల్లో బిల్లులు, వేతనాలు కూడా వెంటనే చెల్లించేందుకు సత్వర చర్యలు తీసుకున్నట్లు ధనలక్ష

పీఆర్‌సీ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

● ఐఆర్‌పై సానుకూల నిర్ణయం తీసుకోండి ● సరెండర్ లీవ్‌ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లించండి ● PRC కోసం 13 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఎదురుచూపు ● 21 వేలకోట్ల బకాయిల చెల్లింపు పై హర్షం ● ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నాం ● ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్

విశాఖపట్నం,మే 7 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ (పీఆర్‌సీ) ప్రక్రియలో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా వెంటనే పీఆర్‌సీ చైర్మన్‌ను నియమించాలని ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. గురువారం ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ సంఘ నేతలతో కలిసి విశాఖపట్నంలోని ఎన్‌జీవో హోమ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు కొత్త పీఆర్‌సీపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు. అయితే ఇప్పటివరకు పీఆర్‌సీ చైర్మన్ నియామకం జరగకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన, అనిశ్చితి నెలకొందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం, కుటుంబ భారం నేపథ్యంలో ఉద్యోగులపై ఆర్థికంగా ఒత్తిడిపడుతోందన్నారు. వేతన సవరణ ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు నిలిచిపోయాయని, దీని ప్రభావం వారి కుటుంబాలపై తీవ్రంగా పడుతోందన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, దిగువ స్థాయి ఉద్యోగులు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ సేవల నాణ్యతను మెరుగుపరచడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, వారి సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఎల్లప్పుడూ నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నాయని విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఉద్యోగుల సంబంధించిన బకాయిల విషయంలో ప్రభుత్వం ఎంత వరకు 21 వేల కోట్ల రూపాయలు చెల్లించిందని ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ ఏపీజిఎల్ఐ తదితరు బకాయిలతో పాటు పదవి విరమణ చేసిన వారి బకాయిలు కూడా తీర్చిందని దానికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్న అన్ని తెలిపారు. ప్రమోషన్ల విషయంలో కూడా ముఖ్యమంత్రి చొరవ తీసుకుని డి.పి.సి.ల ద్వారా నిరంతర పర్యవేక్షణ ద్వారా ఉద్యోగుల ప్రమోషన్ లో వేగవంతం చేశారని తెలిపారు. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీ గారికి మరియు జిఏడి సెక్రటరీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు, గురుకుల పాఠశాలలో ఉద్యోగులకు పదవి విరమణ 60పెంపు విషయంలో, అదే 2004 ముందు నోటిపై అయిన ఉద్యోగులను 57 మేము ప్రకారం ఓ పి ఎస్ లోకి తీసుకురావచ్చే అంశంలో ప్రభుత్వం సానుకూల వైఖరితో ఉందని త్వరలోనే ఉత్తర్వులు ఇస్తున్న ఆశ భవాని వ్యక్తం చేశారు. యాక్ట్ 30 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరామని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళమని తెలిపారు. పెన్షనర్లకు ఎడిషనల్ అకౌంట్ పెన్షన్ ని మరియు గ్రామ సచివాలయ ఉద్యోగులకు సోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కూడా ప్రభుత్వం అదే సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన కోరారు.

సెలవు రోజుల్లోనూ ఉద్యోగులపై పనిభారమా?.. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని.. అయితే సెలవు రోజుల్లోనూ ఉద్యోగులను ఇబ్బందిపెట్టడం భావ్యం కాదని.. ఆ రోజుల్లో విశ్రాంతికి అవకాశం ఇవ్వాల్సిన అవసరముందని విద్యాసాగర్ అన్నారు. సెలవు రోజుల్లో విశ్రాంతి లభిస్తే మిగిలిన రోజుల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని.. ఎవరో ఏదో చెప్పారనే దాన్ని మాత్రమే ఆధారంగా తీసుకొని చర్యలకు పాల్పడటం భావ్యం కాదన్నారు. ఈ సమాచారాన్ని ఒక మోడల్‌గా మాత్రమే తీసుకోవాలని.. సంబంధం లేని ఉద్యోగులపై సైతం చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగుల ఆరోగ్య కార్డుల సమస్య అపరిష్కృతంగానే ఉందని.. హెల్త్ కార్డు ద్వారా ఉద్యోగులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం జరగడం లేదన్నారు. ఈ విషయంలో ఎలాంటి మెరుగుదల లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. హెల్త్ కార్డులపై ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే ఒకసారి సమావేశమైందని.. మరోసారి సమావేశానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఏపీ ఎన్‌జీజీవో ప్రధాన కార్యదర్శి డీవీ రమణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందడుగు వేసిందని.. ఇదేవిధంగా రెగ్యులర్ ఉద్యోగుల విషయంలోనూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం దృష్టిసారించిందని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ జేఏసీ, ఏపీ ఎన్‌జీజీవో కృషిచేస్తోందని.. ప్రభుత్వంతో చర్చలు జరుపుతోందని డీవీ రమణ తెలిపారు. సమావేశంలో ఏపీ ఎన్‌జీజీవో విశాఖపట్నం అధ్యక్షుడు కె.ఈశ్వరరావు, కార్యదర్శి ఎం.రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దొర, సుబ్రహ్మణ్యం, పి.అప్పలరాజు, వై.నారాయణరావు, జి.చంద్రరావు, అనిత, రత్నకుమారి, పి.కృష్ణమూర్తి, టి.గోపాలకృష్ణ, అనకాపల్లి జిల్లా ప్రెసిడెంట్ రవి, ఏపీ ఎన్‌జీజీవో నేతలు పాల్గొన్నారు.

గోసాలలో రెండు కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు,మే 7 (వార్తాప్రభ) : అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించే కూటమి ప్రభుత్వాన్ని ఆశ్రవధించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరు మండలం, గోసాల గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన చింతలకట్ట, పాత సంత సీసీ రోడ్లను నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ముందుగా స్థానికులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఓటేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. ఒక్క గోసాల గ్రామంలోని రెండు సంవత్సరాలలో 3.5 కోట్లతో అభివృద్ధి పనులు చేయటం సామాన్యమైన విషయం కాదన్నారు. గోసాల,వణుకూరు ప్రధాన రహదారిని సుమారు ఏడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో కనీసం గుంటలు కూడా పూడ్చలేదు, కూటమీ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో నియోజకవర్గంలో సుమారు 200 కోట్లతో డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మించామన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో నియోజవర్గంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తిస్థాయిలో చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్ బాబుపై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

● ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ

విజయవాడ,మే 7 (వార్తాప్రభ) : సంఘం, ఆఫీస్ బేరర్లు విషయంలో గత కొంతకాలంగా వాణిజ్య పన్నుల శాఖలో అధికారుల అహంకార పూరిత వైఖరి ముఖ్యంగా అహ్మద్‌బాబు నేతృత్వంలో అవలంభిస్తున్న నిరంకుశ విధానాలు, కక్షసాధింపు చర్యలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అహ్మద్ బాబు ఆలోచనా విధానం అఖిల భారత అధికారుల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని, అటువంటి పక్షపాత, కక్ష సాధింపు మనస్తత్వం కలిగిన అధికారి ఐ.ఎ.ఎస్.గా అనర్హుడని, సోదాహరంగా సాక్ష్యాధారాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విచారణ జరిపి చర్య తీసుకోవాలని కేంద్ర విజిలెన్స్ కమిషనర్ మరియు ప్రధానమంత్రి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖను కోరినట్లు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. తమ ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం హైకోర్టు కోర్టులో కేసు వేయడం, సదరు హైకోర్టు వారు కేంద్ర విజిలెన్స్ కమిషనర్, సిబ్బంది వ్యవహారాల శాఖ విచారణ జరిపి రెండు నెలల్లోగా నివేదికను కోర్టుకు సమర్పించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. సదరు ఫిర్యాదులో పేర్కొన్న ఉద్యోగుల సర్వీసు వ్యవహారాలన్నింటినీ పరిశీలించి నెల రోజుల్లోగా పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా ఆదేశించిందని చెప్పారు. ఆయా ఉత్తర్వులపై అహ్మద్ బాబు అప్పీలు చేసుకోగా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం స్టే ఇవ్వడానికి నిరాకరిస్తూ సింగిల్ జడ్జి తీర్పును అనుసరించి కేంద్ర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు కొనసాగించాలంటూ ఆదేశించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ప్రేక్షక పాత్ర వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సుదీర్ఘ పాలనా అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం తప్పనిసరిగా ఉద్యోగులకు మేలు జరిగేలా సముచితమైన నిర్ణయం తీసుకుంటారని బలంగా విశ్వసిస్తున్నామన్నారు. ఉద్యోగుల్లో వర్గాల మధ్య విభేదాలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం బాధాకరమన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.ఎం.రమేష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని

● కుంటముక్కలలో ఒక నెల-ఒక గ్రామం-నాలుగు పర్యటనలు కార్యక్రమం

● హాజరైన అడిషనల్ సీసీఎల్ఏ జె.వెంకటమురళి,జేసి ఎస్.ఇలక్కియ

జి.కొండూరు(కుంటముక్కల) ,మే 7 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తోందని అడిషనల్ సీసీఎల్ఏ జె.వెంకట మురళి, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పేర్కొన్నారు.జి.కొండూరు మండల పరిధిలోని కుంటముక్కల గ్రామంలో నిర్వహించిన "ఒక నెల-ఒక గ్రామం-నాలుగు పర్యటనలు" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వెంకట మురళి మాట్లాడారు.రెవెన్యూ సంబంధిత భూవివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పెండింగ్ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందని తెలియజేశారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం: జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ..

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను గుర్తించి, తక్షణమే పరిష్కరించేం దుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నా మని తెలిపారు.గ్రామస్థులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేశారు.గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు.మొత్తం 14 అర్జీల లో 6 రెవిన్యూ, ఒకటి సివిల్ సప్లై, గ్రామంలో సరిగ్గా వీధి దీపాలు వెలగడం లేదని, గ్రామంలో కోతులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉందని గ్రామస్తులు పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను,జి.కొండూరు మండల ఇంచార్జ్ తహశీల్దార్ యమ్.విజయ్ కుమార్, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్, ఆర్ఐ మణిందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి కె. సిహెచ్. సూరి బాబు, పీఆర్ ఏఈ గ్రామ ప్రత్యేక అధికారి సాంబశివరావు, గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు, మండల సర్వే జనార్దన్ రావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సాయి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై గేదలు....యజమానులపై కేసు నమోదు

జి.కొండూరు,మే 7 (వార్తాప్రభ) : జి.కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్రాజుపాలెం గ్రామం వద్ద చీకటి సమయములో పశువులను యజమానుల పర్యవేక్షణ లేకుండా 30 వ జాతీయ రహదారిపై వదిలిపెట్టుట వలన ఆ గేదెల యజమానులను అరెస్టు చేసి కేసులు నమోదు చేశామని స్థానిక ఎస్సై కె.సతీష్ కుమార్ గురువారం తెలిపారు. మైలవరం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి నాగేశ్వరరావు అను ఇరువురు యజమానులకు చెందిన మొత్తం 8 పశువులు (6 గేదెలు మరియు 2 దూడలు) రహదారిపై యజమాని పర్యవేక్షణ లేకుండా తిరుగాడుచూ కనిపించాయని, ఇలా రహదారిపై తిరుగుట వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తు న్నాయని ఎస్ఐ తెలిపారు.సదరు ఇరువురు యజమానులపై జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో సిఆర్ నెం.67/2026 యు /ఎస్ 291, 125 బిఎన్ఎస్ క్రింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

యజమానుల పర్యవేక్షణ లేకుండా గేదలను వదలకండి: రైతులు మరియు పశువుల యజమానులు పర్యవేక్షణ లేకుండా రోడ్లపై గేదెలను వదలొద్దని అలా ఎవరైనా వదిలితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సతీష్ కుమార్ హెచ్చరించారు.జాతీయ, రాష్ట్ర రహదారులపై, గ్రామీణ ప్రధాన రోడ్లపై రాత్రి సమయములో, చీకటిలో, సందెవేళలలో, తెల్లవారుజాము సమయములలో యజమాని పర్యవేక్షణ లేకుండా పశువులు అడ్డదిడ్డంగా తిరుగాడు తున్నాయని తెలిపారు.చీకటిలో పశువులు వాహనచోదకులకు సరిగా కనిపించక, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడి, విలువైన మానవ ప్రాణములు పోయే ప్రమాదం ఉందన్నారు. గత కొంతకాలముగా ఈ తరహా నిర్లక్ష్యము వలన అనేక రోడ్డు ప్రమాదములు జరిగి, పలువురు మృతి చెందారని, కొంతమంది తీవ్రముగా గాయపడ్డారని వెల్లడించారు.పోలీస్ శాఖ, పశు సంవర్ధక శాఖ మరియు గ్రామ పంచాయతీ అధికారులు ఇంతకుముందు అనేకసార్లు అవగాహన సదస్సులు నిర్వహించి, పశువులను రోడ్లపై వదిలిపెట్టరాదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని పశువుల యజమానులకు సూచనలు చేయటం జరిగిందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఈ సూచనలను పెడచెవిన పెట్టి తమ పశువులను రహదారులపై స్వేచ్ఛగా తిరుగాడుటకు వదిలివేయుచున్నారని ఇట్టి నిర్లక్ష్య చర్యలు భారతీయ న్యాయ సంహిత - 2023 లోని సెక్షన్ 291 (పశువుల యెడల నిర్లక్ష్య ప్రవర్తన) మరియు సెక్షన్ 125 (ఇతరుల ప్రాణములకు, వ్యక్తిగత భద్రతకు ప్రమాదము కలిగించు చర్య) క్రింద శిక్షార్హమైన నేరములు. దోషులైన వారికి జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. జి.కొండూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు మరియు పశువుల యజమానులు అందరూ తమ పశువులను తప్పనిసరిగా కొట్టములలో, పశువుల పాకలలో కట్టి ఉంచాలన్నారు.మేత కొరకు తీసుకువెళ్లినప్పుడు మరియు తిరిగి ఇంటికి తీసుకువచ్చునప్పుడు యజమాని లేదా పశువుల కాపరి తప్పనిసరిగా వెంట ఉండి, రహదారికి దూరముగా జాగ్రత్తగా తీసుకువెళ్లాలని,ఇది ప్రజల ప్రాణములను, పశువులను, మీ స్వంత కుటుంబ ఆర్థిక ప్రయోజనములను రక్షించుటకు అత్యావశ్యకము అని అన్నారు. ఇకపై రహదారులపై యజమానుల పర్యవేక్షణ లేకుండా తిరుగాడు పశువులు గుర్తించబడిన పక్షమున, వాటి యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ప్రజలు గ్రామాలలో, రహదారులపై ఇట్టి అపరిష్కృత పశువులను గమనించినట్లయితే వెంటనే సమీపములోని పోలీస్ స్టేషన్ నకు లేదా డయల్-100 నకు సమాచారము అందించాల్సిం దిగా ఎస్సై కోరారు.

దద్దోజనం మరియు మజ్జిగ పంపిణి

జగ్గయ్యపేట,మే 7 (వార్తాప్రభ) : ఐవియఫ్ జగ్గయ్యపేట పురుషుల కమిటీ మరియు మహిళా కమిటీ సంయుక్తఅధ్వర్యంలో నిర్వహిస్తున్న వందరోజుల చలివేంద్రములో ఈరోజు 37వరోజు గురువారం ఉమ్మడి క్రిష్ణ జిల్లా ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమసంఘ అధ్యక్షులు ఆంధ్ర జ్యోతి సీనియర్ పాత్రికేయులు కాకరపర్తి రమేష్ పుట్టిన రోజు సందర్భంగా వారి వితరణ తో వారు వారి కుమారుడు చేతుల మీదుగా దద్దోజనం పంపిణీ మరియు మట్నరిశెట్టి సాయి లక్ష్మి కుమారి జ్ఞాపకార్థం వారి భర్త పెద్ద బ్రహ్మానందం మరియు కుటుంబ సభ్యులు శంకర్ రోహిణి కుమార్ గీతా భాస్కర్ వితరణతో వారి చేతుల మీదుగామజ్జిగ పంపిణీ జరిగింది. ఈకార్యక్రమంలో ఐవియఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ పెనుగొండ రామక్రిష్ణ, పట్టణ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరావు, సెక్రెటరీ రాయపూడి రమేష్ ట్రెజరర్ కర్లపాటి కొండా, పట్టణ మహిళాకమిటీ అధ్యక్షురాలు వీరవల్లి పద్మావతి, సెక్రెటరీ రాయపూడి నాగలక్ష్మి, ఐవియఫ్ ప్రతినిధులు స్వామి, క్రిష్ణ, గోనుగుంట్ల ధనుంజయ్, గరిణె మురళి తదితరులు పాల్గొన్నారు

గ్రామాల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం..

● అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.

మోపిదేవి/అవనిగడ్డ,మే 7 (వార్తాప్రభ) : గ్రామాల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం మోపిదేవి మండలం లో ఎంపీ, ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి కేటాయించిన ఎంపీ లాడ్స్ నిధులు రూ.50 లక్షలు, రాజ్యసభ సభ్యులు పరిమళ్ నత్వాని ఎంపీ లాడ్స్ ద్వారా కేటాయించిన రూ.50 లక్షలు మొత్తం రూ.కోటి నిధులతో పెదకళ్ళేపల్లిలో అద్దంకి నాంచారమ్మ ఆలయం వద్ద నూతన కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి శిలా ఫలకం ఆవిష్కరించారు. పల్లె పండుగ 1.0 కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన 780 మీటర్ల మూడు సీసీ రోడ్లను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులు రూ.97 లక్షలతో మోపిదేవి - వెంకటాపురం మధ్య నూతనంగా నిర్మించిన 2.37 కిలోమీటర్ల తారు రోడ్డును మోపిదేవిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ రూ.కోటితో నిర్మిస్తున్న ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను గ్రామ పెద్దలు స్వీయ పర్యవేక్షణ, భాగస్వామ్యంతో స్వంత ఇంటి నిర్మాణంలా భావించి చేయించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామాలకు పునరుజ్జీవం కలిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రూ.36.65 కోట్లతో 46 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 15 కిలోమీటర్ల తారు రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పవన్ కళ్యాణ్ సాధించిన సాస్కి నిధులతో నియోజకవర్గంలో రూ.14.57 కోట్లతో 22 కిలోమీటర్లు తారు రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. రూ.5.04 కోట్లతో నియోజకవర్గంలో 14 నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరో 15 అసంపూర్తి గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను రూ.1.37 కోట్లతో పూర్తి చేస్తున్నట్లు వివరించారు. రానున్న కాలంలో మరిన్ని రోడ్లు మంజూరు సాధించి, నియోజకవర్గంలో అన్ని రోడ్లు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు,తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాధ్, ఎంపీడీఓ జంగం స్వర్ణభారతి, పంచాయతీరాజ్ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఇంచార్జి ఏఈ బొప్పన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నల్ల మారెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి - ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

కృత్తివెన్ను,మే 7 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలం చిన ఇంతేరు లో గురువారం సత్రవపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నల్లమారెమ్మ అమ్మవారు 101 గ్రామ దేవతలు తమ్ముడు గ్రామ పోతురాజు జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు కూటమి నాయకులు శ్రీ నల్లమారెమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలను ఉండాలని ఆకాంక్షించారు..

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188